జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :103 పేజీలు 8 వెల : 5 బుధవారం 31 డిసెంబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489


2లో..

## కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడుతారా

రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ

2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ

# వైకుంఠనాథుడి వైభోగం



తిరుపతి: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. పది రోజుల పాటు కొనసాగే ఈ దర్శన భాగ్యం.. మంగళవారం గోవిందనామ స్మరణల మధ్య ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 12.05 గంటలకు తితిదే అధికారులు, అర్చకులు శ్రీవారి ఆలయం తెరచి, మూలమూర్తికి ధనుర్మాస కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం వీవీఐపీలు, వీఐపీలకు వైకుంఠ ద్వారం మీదుగా దర్శనాలు ప్రారంభించారు. ఉదయం 7.20 గంటలకు ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ పర్వదినం సందర్భంగా తిరుమాడ వీధుల్లో స్వర్ణ రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివార్లకు రథరంగ డోలోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు రథాన్ని లాగారు.

**అణువణువునా కనువిందుగా..**

శ్రీవారి ఆలయంతో పాటు తిరుమల వ్యాప్తంగా ప్రత్యేక అలంకరణలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఆలయ మహాద్వారం నుంచి ధ్వజస్తంభం వరకు, వైకుంఠ ద్వారంలో సంప్రదాయం ఉట్టిపడేలా పలురకాల పండ్లు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలు, పత్రాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. వైకుంఠ ప్రదక్షిణ చేసే భక్తులు దివ్యానుభూతికి లోనవుతున్నారు. తూర్పు మాడవీధిలో శ్రీరంగనాథస్వామి ఆలయ నమూనా అలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది. తితిదే ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో దాత సహకారంతో దీన్ని ముస్తాబు చేశారు. వైకుంఠ ద్వాదశి సందర్భంగా బుధవారం ఉదయం 4.30 నుంచి 5.30 గంటల నడుమ శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నాన మహోత్సవం శ్రీవారి పుష్కరిణిలో జరగనుంది.

**ఏర్పాట్లపై భక్తుల సంతృప్తి: ఛైర్మన్ బీఆర్ నాయుడు**

ప్రధాన ఆలయం, బయట క్యూలైన్లలో పరిస్థితిని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరి నిరంతరం పరిశీలించారు. మీడియాతో బీఆర్ నాయుడు మాట్లాడుతూ 'గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి భక్తులకు ఏ ఇబ్బందులూ తలెత్తకుండా అద్భుత ఏర్పాట్లు చేశాం. కట్టుదిట్టమైన పర్యవేక్షణ నడుమ భక్తకోటి స్వామివారి సేవలో తరిస్తున్నారు. ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు' అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఈసారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమిచ్చామని ఈవో సింఘాల్ తెలిపారు. వీఐపీలకు దాదాపు 4,750 టికెట్లు జారీ చేశామని చెప్పారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ-డిప్ విధానం విజయవంతమైందని హర్షం ప్రకటించారు.


2లో..

## కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

శంకర్ గుప్తం మురుగుకాల్వ పూడికతీతకు శంకుస్థాపన

రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు మరో హిందువు దారుణ హత్య



2లో..

వరుసగా హిందువులే లక్ష్యంగా అక్కడి ముష్కర మూకలు కాల్పులకు తెగిస్తున్నాయి. దీపూచంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు.

## గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

**రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టేసిన ఏపీ హైకోర్టు**

అమరావతి:ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్ దక్కింది. గ్రూప్-2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. కాగా, 2023లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై రిజర్వేషన్ల విధానాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించాలని కోరుతూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. 2023లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పాత నోటిఫికేషన్‌కు బదులు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరారు. రిజర్వేషన్ల పాయింట్లను సవాల్ చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు.



## తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు


2లో..

గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడం లో పోలీసులు సమర్థంగా పనిచేశారని అన్నారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా షికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు.

- క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం
- పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
- ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం
- మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం
- 2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత


2లో..

కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం

ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా

## బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి


2లో..

అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ మమతా బెనర్జీ

తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు. భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు.

# బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

కోల్‌కతా: భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా న్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి

**అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ మమతా బెనర్జీ**

కోల్‌కతా: బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, దిల్లీలో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మమత ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం భూమిని ఇచ్చిందన్నారు. తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు.

భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కేంద్రం 'ఎస్ఐఆర్' పేరుతో కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు. సర్ ప్రక్రియను ఇంత హడావిడిగా చేయడం కుట్ర కాదా అని అన్నారు.

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

**మరో హిందువు దారుణ హత్య**

ఢాకా: బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలు కొనసాగుతున్నాయి. వరుసగా హిందువులే లక్ష్యంగా అక్కడి ముష్కర మూకలు కాల్పులకు తెగిస్తున్నాయి. దీపూచంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్‌సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి కాల్చి చంపినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. సోమవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్ వైపు గురిపెట్టానని..అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు. బిశ్వాస్ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న అల్లర్లలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై అల్లరిమూకలు దాడి చేసి హత్య చేశాయి. అది మరవకముందే ఇటీవల మరో హిందూ యువకుడిని రాజ్‌బరి జిల్లా పంగ్షా సర్కిల్‌లో గ్రామస్థులు కొట్టి చంపారు. తాజాగా మరో హత్య జరగడంతో ఆ దేశంలో హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి



అంబేద్కర్ కోనసీమ:కోనసీమ అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేసనపల్లి తుఫాన్ సెంటర్‌లో శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాలువకు సంబంధించిన ఎనిమిది కిలోమీటర్లు పొడవునా పూడికతీత పనులు,14.5 కిలోమీటర్ల పొడవునా గట్ల పటిష్టత పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ఇటీవల రాజోలులో తన పర్యటన సందర్భంగా 45 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. 35 రోజుల్లోపే ఈ సమస్యకు సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పరిష్కారం చూపినట్లు జనసేన పార్టీ పేర్కొంది. ఈ క్రమంలో అధికారులకు పవన్ కీలక సూచనలు చేశారు. రాజోలు నియోజకవర్గ రైతులకు ఐదేళ్లుగా దుఃఖదాయనిగా మారిన శంకర్ గుప్తం మేజర్ డ్రైనేజ్ సమస్యను సుబ్రహ్మణ్య షష్టి రోజున గుర్తించామని తెలిపారు. కేవలం 34 రోజుల కాలవ్యవధిలో శాశ్వత పరిష్కారం దిశగా ముక్కోటి ఏకాదశిన పనులు ప్రారంభించామని వెల్లడించారు. ఈ పనులకు రూ.20.62 కోట్లు కేటాయించామని అన్నారు. శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాల్వతో వరి, కొబ్బరి చెట్లను రైతులు కోల్పోయారని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు వివరించారు. కేవలం 34 రోజుల్లోనే ఈ పనుల నిర్వాహణకు నిధులు కేటాయించామని చెప్పుకొచ్చారు. కొబ్బరి చెట్లకు నష్టం కలుగకుండా సంరక్షణ చర్యలు చేపడతామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.4 వేల కోట్లతో పంట కాలువలు, మురుగు కాలువలు ఆధునీకీకరిస్తామని తెలిపారు. కోనసీమ ప్రాంతనీలో కోకో బోర్డు ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వంతో సంప్రదిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం





హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్ ఎ÷-లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడు తుందని ఆ పార్టీ నేతలు చెబుతు న్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడం లో పోలీసులు సమర్థంగా పనిచేశారని అన్నారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్రా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు.

# విజయవాడ రహదారిపై కన్నేయండి

హైదరాబాద్: సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారని చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయి. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదు. పండగ రద్దీ ఉన్నన్ని రోజులూ రోడ్లు మూసేయొద్దు. భారీ యంత్రాలతో పనులు చేపట్టవద్దు. అత్యవసరమైనవి అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. రోడ్లపై మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలను పూర్తిగా తొలగించాలి. రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోటా పగలు, రాత్రి స్పష్టంగా కనిపించేలా ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించేలా ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ఎ÷-లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

# జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

హైదరాబాద్: అక్రిడిటేషన్‌ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జీవో 252 ని సవరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. స్పోర్ట్స్, కల్చరల్, ఫీచర్ ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రిపోర్టర్లతోపాటు డెస్క్ జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని, డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలు పడొద్దని ఆయన చెప్పినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తానని కూడా చెప్పినట్లు సమాచారం. జర్నలిస్టులకు ఇబ్బంది లేకుండా జీవో 252ను సవరిస్తామని మంత్రి చెప్పనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే నోటిఫజకేషన్ త్వరాలో వెలువడనున్న తరుణంలో ఆలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ల గడవును మరో రెండు నెలలు పెంచారు. ఈ మేరకు సమాచారశాఖ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగిస్తూ సమాచారశాఖ కమిషనర్ ప్రియాంక ప్రకటన విడుదల చేశారు.

# కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

హైదరాబాద్: కెసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం కానుంది. అయితే కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. ఆయనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్‌ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీలో చర్చించే అంశాలపై స్పష్టత వచ్చాక, చర్చించే అంశాలను బట్టి కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, గత ప్రభుత్వాల ప్రతిపాదనలు, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలపై కేసీఆర్ మాట్లాడతారని సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరి వల్ల రెండు జిల్లాల రైతులకు ఎలాంటి నష్టం జరగనుందో కేసీఆర్ ప్రస్తావిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇదే అంశంపై క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసి, ప్రజల్లోకి వెళ్తారని అంటున్నారు. రెండు అంశాలపై అసెంబ్లీ వేదికగా ఏం చెప్పాలి? ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్‌లో ఏర్పడే ప్రమాదాలు వంటి వాటిపై కేసీఆర్ సంబంధిత నిపుణులతో చర్చలు జరుపుతూ సన్నద్ధం అవుతున్నారని బీఆర్ఎస్

# కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫజకేషన్ జారీ

**కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు**

**కొత్త జిల్లాలతో 28కి పెరిగిన జిల్లాల సంఖ్య**

అమరావతి: రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి మారనుంది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నదాని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరుల సేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది. తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్థత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సమగ్ర సేవలు, వేగవంతమైన పరిపాలన, వనరుల సమర్థవంతమైన వినియోగం అందించగలిగే అవకాశాలు పెరుగుతాయని ఏపీ సర్కార్

అనుకుంటుంది. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి రెవెన్యూ డివిజన్‌కు మార్చారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొండుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాల సరిహద్దులను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## సున్నిపెంటలో సిఐటియు మరియు సిపిఎం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**



సున్నిపెంట పోలీస్ స్టేషన్ లో 2 వ పట్టణ సాధారణ బదిలీలలో భాగంగా కొత్తగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ . సుబ్బారావు గారిని మర్యాద పూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా సిఐటియు మరియు సిపిఎం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మునిపాటి చిన్న మారెన్న, శ్రీశైల మండలం సిఐటియు మండల అధ్యక్షులు దర్శనం.నాగరాజు, సిఐటియు ట్రజరర్ యోబు, మరియు సభ్యులు బొడ్కా నాయక్ తదిదరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఏపీ ఐఐసి రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైకుంఠ ఏకాదశి సందర్భంగా బద్వేల్ లో నెల్లూరు రోడ్డులో వెలసిన కలియుగ దైవం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. ప్రజలు సుఖసంతోషాలు ఉండాలని, రాష్ట్ర సమష్టిగా అభివృద్ధి చెందాలని స్వామివారి ఈ సందర్భంగా వేడుకున్నారు

## విజుయల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ( వి సి ఈ ఏ), మరియు లూయి బ్రెయిలీ లిపికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్స్ ను మరియు డైరీలను ఆవిష్కరించిన.

**ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మరియు మల్లెల డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలోని విజు యల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరేష్, గిరిబాబుల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు శాసనసభ్యులు టీవీ జై నాగేశ్వర్ రెడ్డి గారు మరియు దివ్యాంగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారి చేతుల మీదగా విజుయల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు లూయి బ్రెయిలీ కి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్స్ ను డైరీలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీ వీ జయ నాగేశ్వర్ రెడ్డి గారు, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారు మాట్లాడుతూ విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు లూయి బ్రెయిలీ లిపిలో ఉన్నటువంటి నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లును ఆవిష్కరించడం చాలా సంతోషకరం. ఈ సందర్భంగా విజువల్లి ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ప్రతి సభ్యుడికి కూడా అడ్వాన్స్ గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజుయల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారు, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారి చేతులమీదుగా మా నూతన సంవత్సర క్ అదేవిధంగా ఈ రాయలసీమ పశ్చిమ ప్రాంతంలోసకలాంగులతో పాటు వికలాంగులు కు ఏ ఆపద వచ్చిన ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలికేటటువంటి వ్యక్తి మల్లెల గ్రూప్స్ అధినేత, దివ్యాంగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారని, మా నూతన క్యాలెండర్లను డైరీలను స్పాన్సర్ చేసినటువంటి మహానుభావుడు మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారని, అలాంటి మానవత్వం కలిగిన వ్యక్తిని ఈ 26 జిల్లాల్లో పరిచయం చేయాదల్చుమని, అంతేకాకుండా అంధుల యొక్క ఆశాజ్యోతి లూయి బ్రెయిలీ గారి యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం కలెక్టరేట్ ఆవరణంలో కలెక్టర్ గారి పర్మిషన్ ఇప్పించిన మానవతవాది. అంతేకాదు డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారి ఆధ్వర్యంలోనే లూయి బ్రెయిలీ గారి విగ్రహా ఏర్పాటుకు కూడా భూమి పూజ చేయడం జరుగుతుందని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల గ్రూప్ సభ్యులకు రాష్ట్ర ప్రజానీకానికి అడ్వాన్సుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగనేటి నరసన్న, న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సామెల్, సతీష్ మల్లెల గ్రూప్ సభ్యులు మరియు మొదలగు వారు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలి.



**65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులను అందచేయాలి. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**

**హొళగుంద, ఉదయం న్యూస్:**

మండల కేంద్రంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం 03ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ,స్టాక్ వివరాలు,ఈ%-%పాస్ యంత్రాల వినియోగం,కార్డుదారుల హాజరు నమోదు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.అర్హులైన ప్రతి కార్డుదారుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.రేషన్ దుకాణాల్లో పారదర్శకతను పాటిస్తూ,ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పంపిణీ జరగాలని డీలర్ ను ఆదేశించారు.అనంతరం 65 సంవత్సరాలు ఉన్న వృద్ధులు,దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న హోమ్ డెలివరీ ప్రక్రియను పరిశీలించారు.ప్రతినెల నిర్దేశించిన తేదీల్లో హోమ్ డెలివరీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలన్నారు.వృద్ధులు,దివ్యాంగులకు హోమ్ డెలివరీ విధానం సమర్థవంతంగా అమలు చేయాలని,వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బసమ్మ,మీనాక్షమ్మ లకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందచేశారు.ప్రభుత్వం అందజేస్తున్న సేవలు గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే రైస్ మిల్ మురళిధర్ ఇంటి వద్ద సీసీ డ్రైన్ నిర్మించాలని కాలనీ వాసులు కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి రాజా రఘువీర్,ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, తహసీల్దార్ నిజాముద్దీన్, వ్యవసాయ అధికారి ఆనంద్ లోకద ఆర్డబ్ల్యూసీ ఏ ఈ రామలిల్లా ఎంపీడీవో విజయ లలిత ఐసిడిఎస్ సూపర్వైజర్ సిబారాణి ఎంఈఓ 1 సుధారాణి ఎంఈఓ 2 కబీర్ సాబ్ అగ్రికల్చర్ ఏఈఓ విరుపాక్షి పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ లోతదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి.... ఎస్సై జయప్ప.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



రుద్రవరం మండలంలోని ఆయా గ్రామాలలో 2026 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై జయప్ప తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూప్రజలందరికీ రాబోవు 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 మరియు జనవరి 1 వ తేదీ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కొంతమంది అత్యుత్సాహం, అజాగ్రత్త వల్ల కొన్ని కుటుంబాలలో తీవ్ర విషాదం చోటుచేసుకోవటం జరుగుతోంది. కావున ప్రజలు రాబోవు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు పోలీసుల ఈ క్రింది సూచనలు పాటించి సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు ఎవరైనా రోడ్ల పైన కేక్ కట్ చేయడం, బాణసంచా కాల్చడం, అధిక శబ్దంతో లౌడ్ స్పీకర్లు పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ?10,000 రూపాయిల జరిమానా, వాహనాల సీజ్, మరియు 6 నెలల వరకు జైలు శిక్ష విధించబడుతుంది. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేసే అవకాశం ఉంది. ఎవరైనా అతివేగంగా, సైలెన్సర్ లేకుండా మరియు రేసింగ్ వంటి దురుసు చర్యలు చేస్తే వాహనం సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.మహిళల రక్షణ కోసం పోలీసుల టీమ్స్ మఫ్టీలో రద్దీగా ఉండే ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తాయి. ఎవరైనా ఆకతాయిలు మహిళల పట్ల అభ్యంతరకరంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడును.ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి హోటళ్ళు, వైన్ షాపులు మరియు బార్ లు మూసివేయాలి. వాటిలో మైనర్లను అనుమతించకూడదు.

డిసెంబర్ 31 రాత్రి ప్రధాన రోడ్లపై ఆంక్షలు లేదా మళ్లింపులు ఉండవచ్చు. అవసరమైతే అత్యవసర సేవల కోసం 112 కు డయల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చు అన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



మండలం లోని పలు గ్రామాలలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు వైష్ణవ దేవాలయాల్లో తెల్లవారుజాము నుండే విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తర ద్వారాలను తెరిచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. మండల కేంద్రం సమీపంలోని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, ఉత్తర ద్వార పూజ నిర్వహించిన అనంతరం స్వామివారి కళ్యాణాన్ని కనుల పండువగా జరిపారు. అదేవిధంగా రుద్రవరంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవం నిర్వహించారు. అలాగే దుర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా

జరిగాయి. వేడుకలకు హాజరైన భక్తులకు భోజన వసతి కల్పించారు.

సాయంత్రం స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ కమిటీ వారు క్యూ లైన్లు, త్రాగునీరు, తీర్థ ప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమాలను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ దస్తగిరి బాబు , ఎస్ ఐ జయప్పల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఆధ్వంలో గ్రామ వ్యవసాయ సహాయకులు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రిలోని మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వెలుగు సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఫలితంగా రసాయనిక ఎరువులు మరియు పురుగు మందుల వాడకం తగ్గించి నేల ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా పురుగు మందుల అవశేషాలు లేని ఆరోగ్యకరమైన నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా చేసుకుని సమిష్టిగా గ్రామ స్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వెలుగు సిబ్బంది పని చేయాలని కోరారు. అదే విధంగా మండల వ్యవసాయాధికారి రంగ నేతాజీ గారు మాట్లాడుతూ మొదటి అడుగుగా భూసార పరీక్ష చేయించుకోవడం వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడకం వలన నేల ఆరోగ్యం మరియు భూసారం కాపాడుకోవాలని భవిష్యత్తు తరాలకు మంచి దిగుబడినిచ్చే నేలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగేశ్వర్ రెడ్డి, రామాంజనేయులు, జయారామిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, డి.ఆర్. డి.ఎ (వెలుగు) సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు కలిసి రాని కాలం

పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెట్టించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కొనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు.



కర్నూలు, 30-12-2025హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, పరీక్షలకు సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గారువిద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గారు

# వైభవంగా పెరవలి రంగనాథ స్వామి దేవాలయం నందు వైకుంఠ ఏకాదశి వేడుకలు

### వైకుంఠ ఉత్తర ద్వారం నందు భక్తులకు దర్శనమిచ్చిన రంగనాథుడు. భారీగా తరలివచ్చిన భక్తులు.

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామం నందు వెలసిన శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వారం నందు భక్తులకు దర్శనమిచ్చారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నందున వేకువజామున రెండు గంటల నిమిషాలకు బింద సేవ, మూడు గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకమును అర్చకులు నిర్వహించారు.అనంతరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా విశేష అలంకరణ సహస్రనామార్చన,తిరుప్పావై,మహా మంగళహారతి నైవేద్యము పంచ హారతులతో కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు.అనంతరం శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి 7 గంటలకు ఉత్తర వారం నందు సమేతంగా ఉత్తర ద్వార దర్శనంలో విశేష పూజలు అందుకున్నారు.

ప్రత్యేక పూజల అనంతరం పెద్ద ఎత్తున భక్తులు ఉత్తర ద్వారం నందు రంగనాథ స్వామిని దర్శించుకున్నారు.సాయంత్రం 6 గంటల స్వామివారు గరుడ వాహనంపై ఉత్తర ద్వారం నుండి పెరవలి గ్రామంలో గ్రామోత్సవాన్ని అర్చకులు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఉత్తర ద్వారం నందు రంగనాథ స్వామిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వీరయ్య, ఆలయ పాలక మండలి అధ్యక్షులు పారా రవి, ప్రముఖ విరాళాధాత పారా ప్రసాద్,పారా చిట్టెన్న,గ్రామ సర్పంచ్ మల్లికార్జున,పాలక మండల సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మద్దికేర ఎస్సై హరిత తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బద్వేల్ బైపాస్ రోడ్ నాగుల చెరువు వద్ద విగ్రహాల కలకాలం ..

**. బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు బైపాస్ రోడ్డు లోని నాగుల చెరువు వద్ద శివుడు మరియు అమ్మవారు విగ్రహాలను ఏర్పాటు చేసిన గుర్తుతెలియని వ్యక్తులు .....అక్రమంగా ఎటువంటి పర్మిషన్ లేకుండా దేవుని విగ్రహాలను ఏర్పాటు చేశారని రెవిన్యూ వారికి సమాచారం రావడంతో చెరువు వద్దకు చేరుకున్న బద్వేల్ రెవిన్యూ సిబ్బంది....అక్రమంగా ఏర్పాటుచేసిన దేవుని విగ్రహాలను రెవెన్యూ సిబ్బంది రెవిన్యూ వాహనంలో విగ్రహాలను బద్వేల్ రెవిన్యూ ఆఫీసుకు తరలించిన సిబ్బంది....దేవుని విగ్రహాలను బద్వేల్ రెవెన్యూ కార్యాలయం లోపల ఉంచి దేవుని విగ్రహాలకు ప్రత్యేక చేసిన బద్వేల్ తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు మరియు సిబ్బంది .....దేవుని విగ్రహాలను ఎక్కడో పడేయకుండా రెవిన్యూ కార్యాలయంలో లోపల పూజలు చేయడంతో రెవెన్యూ సిబ్బందికి అభినందనలు తెలుపుకుంటున్న బద్వేల్ ప్రజలు .....

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారవేయొద్దు:

**సర్పంచ్ బందెల సుజాత**

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామంలో బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారవేయద్దని సర్పంచ్ బందెల సుజాత సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్పంచ్ బందెల సుజాత మాట్లాడుతూ. కోహెడ గ్రామ పరిధిలో గల అన్ని రకాల వ్యాపార సంస్థలకు తెలియజేయునది తడి మరియు పొడి చెత్త పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. రోజువారిగా వెలువడే చెత్తను తప్పనిసరిగా వేరుచేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి చెత్త ట్రాక్టర్ వాహనానికి అందజేయాలని సర్పంచ్ బందెల సుజాత కోహెడ గ్రామ ప్రజలను కోరారు.

## కీ. శే. శ్రీ బీ.వీ. మోహన్ రెడ్డి మెమోరియల్ 10వ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోస్టర్ల ఆవిష్కరణ

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా, కీ. శే. శ్రీ బి.వి. మోహన్ రెడ్డి స్మృతిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోస్టర్లను ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, పీఏసీ సభ్యులు డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడు తుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నిర్వాహకులు, యువకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా బద్వేల్ మున్సిపాలిటీలోని నెల్లూరు వెలసినటువంటి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కొనిరెడ్డి విజయమ్మ దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలు పరిష్కారం... ఆర్డీవో భరత్ కుమార్

**మద్దికేర/తుగ్గలి: ఉదయం న్యూస్:**



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల యందు రైతులకు సంబంధించిన నిషేధిత జాబితా 22 ఏ ఉండి రిజిస్ట్రేషన్ కాకుండా ఉన్న పట్టా భూములు,వెబ్ ల్యాండ్ అడంగల్ నందు ప్రభుత్వ భూములుగా నమోదయి ఉన్న పట్టా భూములు,చుక్కల భూములు గల రైతులకు సంబంధించిన సమస్యలు ఈ ప్రత్యేక రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కారం అవుతాయని పత్తికొండ ఆర్డిఓ భరత్ కుమార్ నాయక్ తెలియజేశారు.మంగళవారం రోజున మద్దికేర మండల పరిధిలోని గల మద్దికేర నార్త్, యడవలి రెవెన్యూ గ్రామాలకు ప్రారంభమైన రెవెన్యూ సదస్సులో ఆ గ్రామాలకు సంబంధించిన రైతుల ద్వారా భూ సమస్యల పరిష్కారం కొరకు అర్జీలను వారు స్వీకరించారు.ఈ ప్రత్యేక రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల అందజేసిన అర్జీల ఆధారంగా భూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ భరత్ కుమార్ నాయక్ తెలియజేశారు. అదేవిధంగా తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్, ముక్కెళ్ల గ్రామాలకు సంబంధించిన భూ సమస్యల అర్జీలను వీఆర్వోలు రహిమాన్, రంగప్ప లు రైతుల ద్వారా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటైన ఎమ్మిగనూరు టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, టిప్పర్ యజమానులు ఐక్యంగా పనిచేస్తూ, రవాణా రంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు. అలాగే, కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపులో అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ గారు, టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ లో బద్వేల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ 85-86 టెన్త్ క్లాస్ బ్యాచ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ ప్రభుత్వ ఫెన్షనర్స్ ఆఫీసు నందు న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో బద్వేల్ ఫ్రెండ్స్85-86 బ్యాచ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. వెంకటసుబ్బయ్య గౌరవ అధ్యక్షులు సాగర్ ఉపాధ్యక్షులు ఆవుల చిన్ని మల్లికార్జున ప్రింటింగ్ ప్రెస్ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి కొత్తూరు.వెంకటరమణ ఉప కార్యదర్శులు చెన్నం శెట్టి. చెన్నకేశవులు కాకర్ల. చెన్నారెడ్డి ఆర్టిసి కండక్టర్ హుస్సేన్ గుప్త. వెంకటసుబ్బయ్య కమిటీ సభ్యులు పాల్గొని న్యూ క్యాలెండర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## శ్రీశైలంలో యాచకులకు, సాధువులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ - సీఐటీయూ

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైలంలో మంగళవారం రోజున హమలి వర్కర్స్ సీఐటీయూ జిల్లా నాయకులు మునిపాటి చిన్న మారెన్న, సీఐటీయూ జిల్లా కౌన్సిల్ సభ్యులు మేండం మల్లికార్జున అద్వర్యంలో శ్రీశైలభ్రమరాంబమల్లికార్జున దేవస్థానంలో సాదుసంతువులకు స్వామి యాచకులకు, దుప్పట్లు పంపిణీ చేశారు. 53 కార్యక్రమంలో నాగ వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు, బి.వెంకటస్వామి,రంగస్వామి, ఆవులయ్య,ముగెన్న,నారాయణ, పెద్ద గంగులు, హనుమంతరెడ్డి, చిన్న గంగులు, పవన్ రెడ్డి, బీమలింగడు, తెలుగు మల్లయ్య పాల్గొన్నారు.

## వీర్ బాల్ అవార్డు గ్రహీత శివానిను ఘనంగా సన్మానించిన ఆర్డిఓ

**మద్దికేర:ఉదయం న్యూస్**



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వీర్ బాల్ అవార్డు గ్రహీత హొసూరు ఉప్పర శివాని ను పత్తికొండ ఆర్డిఓ భరత్ కుమార్ నాయక్ ఘనంగా సన్మానించారు.మండల కేంద్రమైన మద్దికేర లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు మద్దికేర తహసిల్దార్ గుండాల నాయక్ ఆధ్వర్యంలో వీర్ బాల్ పురస్కార గ్రహీత అయినటువంటి హొసూరు గ్రామానికి చెందిన ఉప్పర శివానిను ఆర్డీవో భరత్ కుమార్ నాయక్ శాలువాను కప్పి పూలదండను అందజేసి బహుమతిని ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి ఎదిగి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును స్వీకరించడం చాలా గొప్ప విషయమని ఆయన తెలియజేశారు. మనం సాధించాలి అన్న బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన తెలియజేశారు.ముందు ముందు రోజులలో మరిన్ని అవార్డులు పొందాలని ఆయన శివానికు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివాని కుటుంబ సభ్యులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి తిరుమల వెంకట సాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, ఎమ్మిగనూరు పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ సమీపంలో ఉన్న శ్రీ తిరుమల వెంకట సాయి దేవాలయాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారు సందర్శించి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి దేవుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ గారు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలి.

65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులను అందచేయాలి. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.హొళగుంద,:మండల కేంద్రంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం 03ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ,స్టాక్ వివరాలు,ఈపాస్ యంత్రాల వినియోగం,కార్డుదారుల హాజరు నమోదు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.అర్హులైన ప్రతి కార్డుదారుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.రేషన్ దుకాణాల్లో పారదర్శకతను పాటిస్తూ,ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పంపిణీ జరగాలని డీలర్ ను ఆదేశించారు.అనంతరం 65 సంవత్సరాలు ఉన్న వృద్ధులు,దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న హోమ్ డెలివరీ ప్రక్రియను పరిశీలించారు.ప్రతినెల నిర్దేశించిన తేదీల్లో హోమ్ డెలివరీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలన్నారు.వృద్ధులు,దివ్యాంగులకు హోమ్ డెలివరీ విధానం సమర్థవంతంగా అమలు చేయాలని,వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బసమ్మ,మీనాక్షమ్మ లకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందచేశారు.ప్రభుత్వం అందజేస్తున్న సేవలు గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే రైస్ మిల్ మురళిధర్ ఇంటి వద్ద సీసీ డ్రైన్ నిర్మించాలని కాలనీ వాసులు కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి రాజా రఘువీర్,ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, తహసీల్దార్ నిజాముద్దీన్, వ్యవసాయ అధికారి ఆనంద్ లోకద ఆర్డబ్ల్యూసీ ఏ ఈ రామలిల్లా ఎంపీడీవో విజయ లలిత ఐసిడిఎస్ సూపర్వైజర్ సిబారాణి ఎంఈఓ 1 సుధారాణి ఎంఈఓ 2 కబీర్ సాబ్ అగ్రికల్చర్ ఏఈఓ విరుపాక్షి పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ లోతదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులఆత్మీయ సమావేశం.

**ఉదయం న్యూస్ సి . బెలగల్ డిసెంబర్ 30.**



సి.బెళగల్ మండల కేంద్రంలో జనసేన పార్టీ శ్రేణులతో జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త ఆకెపోగు రాంబాబు మంగళవారం ముఖ్య సమావేశం జనసేన పార్టీ సి.బెళగల్ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధ్యక్షులుపవన్ కళ్యాణ్ ఆశయాలు ,జనసేన పార్టీ సిద్ధాంతాలు జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గం బలోపేత ం దిశగా జనసైనికులు అందరూ కలిసి మెలిసి బెళగల్ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతం కొరకు జనసైనికులు పాటుపడాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా కూటమి జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులతో ఐక్యంగా ఉంటూ కూటమిని బలోపేతం దిశగా బలపితం చేసే విధంగా పాటుపడాలని తెలియజేయడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ఏర్పాటైన ఈ సమావేశం లో పార్టీ వార్డులు, గ్రామస్థాయిలో బలోపేతం, కమిటీలు ఏర్పాటు మరియు క్రియాశీలక సభ్యత్వ నమోదు తదితర అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో బెళగల్ మండలం నాయకులు దస్తగిరి ,వెంకటేష్ ,మధు , కృష్ణ . కర్నూలు మండల నాయకులు బాలాజీ రఘు బద్రి ఉపేంద్ర ఆనంద్ గిడ్డయ్య గూడూరు మండల నాయకులు రఘునాథ్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
జాతీయం-అంతర్జాతీయం

# సర్పంచ్-ఉప సర్పంచ్‌కు ప్రభుత్వం కఠిన హెచ్చరిక

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాయింట్ చెక్ పవర్ దుర్వినియోగమైతే పదవి ఊడటమే కాదు జైలు శిక్ష తప్పదు.
జాయింట్ చెక్ పవర్ ప్రాముఖ్యత:గ్రామ పంచాయతీ నిధుల నిర్వహణలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఉమ్మడి సంతకం కీలకమైన భద్రతా వ్యవస్థగా ప్రభుత్వం పేర్కొంది. అభివృద్ధి పనుల కోసం వెచ్చించే ప్రతి రూపాయికి వీరిద్దరి ఆమోదం తప్పనిసరి. అయితే వ్యక్తిగత, రాజకీయ విభేదాల కారణంగా చెక్ పవర్‌ను అడ్డుకోవడం గ్రామాభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
పారదర్శకతతోనే చట్టపరమైన రక్షణ..గ్రామ పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన ప్రతి నిర్ణయం తప్పనిసరిగా గ్రామసభ తీర్మానం ద్వారానే జరగాలని ఆదేశించారు. నగదు లావాదేవీలకు బదులుగా ఆన్లైన్ చెల్లింపులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఖర్చుల వివరాలను సమయానుకూలంగా రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా ఆడిట్ తనిఖీల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. పారదర్శకత పాటిస్తేనే ప్రజా ప్రతినిధులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని హెచ్చరించారు.అధికార దుర్వినియోగానికి కఠిన శిక్షలు:ప్రజాధనాన్ని వ్యక్తిగత అవసరాలకు వాడటం, పనులు పూర్తికాకుండానే బిల్లులు డ్రా చేయడం, తప్పుడు లెక్కలు చూపడం, సంతకాలు ఫోర్జరీ చేయడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, పదవి నుంచి తొలగించడమే కాకుండా జైలు శిక్ష విధించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని పేర్కొంది.
ఆధిపత్య పోరుతో అభివృద్ధికి బ్రేక్?
కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌ఉప సర్పంచ్ మధ్య ఆధిపత్య పోరు అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని అధికారులు గుర్తించారు. రాజకీయ కారణాలతో కావాలనే బిల్లులపై సంతకాలు చేయకుండా పనులను నిలిపివేస్తే ప్రభుత్వం కఠినంగా స్పందిస్తుందని హెచ్చరించింది. విచారణలో అభివృద్ధిని అడ్డుకున్నట్లు తేలితే, ఉప సర్పంచ్‌కు ఉన్న చెక్ పవర్‌ను రద్దు చేసే అధికారం కలెక్టర్‌కు ఉందని స్పష్టం చేసింది.

# మందుబాబులూ జాగ్రత్త.? సజ్జనార్ దగ్గర రికమండేషన్లు పనికిరావు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నెల్లూరు పెద్దారెడ్డి తెలుసా అన్నా వినిపించదు డ్రంక్ అండ్ డ్రైవ్‌కు జీరో టాలరెన్స్.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇకపై ఎవరి పేర్లు, పరిచయాలు పనిచేయవని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వెంటనే కొందరు మా డాడీ ఎవరో తెలుసా? మా అంకుల్ ఎవరో తెలుసా? నెల్లూరు పెద్దారెడ్డి తెలుసా, అంటూ పోలీసులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుంటారని ఆయన వ్యాఖ్యానించారు. అయితే అలాంటి బెదిరింపులకు, రికమండేషన్లకు తన దగ్గర ఎలాంటి స్థానం లేదని సజ్జనార్ తేల్చిచెప్పారు.సజ్జనార్ తనదైన స్టైల్‌లో మాట్లాడుతూ.డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది చిన్న తప్పు కాదని, అది ఇతరుల ప్రాణాలతో ఆడుకునే ప్రమాదకరమైన నేరమని పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు అనాధలవుతున్నాయని, అలాంటి ఘటనలను అడ్డుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే ఈ విషయంలో హైదరాబాద్ పోలీసులు జీరో టాలరెన్స్, విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తుల గోప్యతను పోలీసులు గౌరవిస్తారని సజ్జనార్ చెప్పారు. వారి వ్యక్తిగత జీవితంలోకి చొరబడే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. అయితే చట్టాన్ని ఉల్లంఘిస్తే మాత్రం ఎలాంటి మినహాయింపులు ఉండవని, వాహనాన్ని పక్కన పెట్టించి కేసు నమోదు చేసి, నిర్ణీత తేదీన కోర్టులోనే పరిచయం అవుతామని హెచ్చరించారు.ముఖ్యంగా న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నేడు జనవరి 1 తేదీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు అధికంగా నమోదవుతాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ముందస్తుగానే మందుబాబులకు హెచ్చరికలు జారీ చేస్తున్నామని తెలిపారు. మోతాదుకు మించి మద్యం సేవిస్తే స్టీరింగ్ పట్టకూడదని, అవసరమైతే క్యాబ్‌ను పిలవాలని సూచించారు. ఆ సమయంలో గూగుల్‌లో 'క్యాబ్' అని వెతకాలని, 'లాయర్' అని కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.
సజ్జనార్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఆయన తీసుకుంటున్న కఠిన వైఖరిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. మొత్తానికి, నెల్లూరు పెద్దారెడ్డి తెలుసా? అన్నా సరే, చట్టం ముందు అందరూ సమానమేనని సజ్జనార్ మరోసారి స్పష్టం చేశారు.

# "మొన్న అన్నంలో "పురుగులు " నిన్న ఎలుకలు "నేడు విభేదాలు..?

**అనంతపూర్ జిల్లా, ఉదయం న్యూస్**




అనంతపురం జిల్లా కేఎస్ ఎన్ మహిళా డిగ్రీ కళాశాలరేపు కాలేజీకు రావద్దు అంటు మహిళా డిగ్రీ కళాశాలలో, ప్రిన్సిపాల్ సార్లు ఫోన్ చేసి సలహా..మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల పై సార్లు పెత్తనం.?కే ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల పీడీ శ్రీనివాస్ ఫోన్ సంభాషణ ఆడియో వైరల్, విలేకర్లు వస్తారు. ఎవ్వరే గానీ కాలేజ్ కు రాకండి అంటు సలహాలు. విలేకర్లు వస్తె నేను మాట్లాడుకుంటాను అంటున్న "కే ఎస్ ఎన్" మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్.వివాదాల్లో కే ఎస్ ఎన్, మహిళా డిగ్రీ కళాశాల మరియు అధ్యాపకుల తీరు విద్యార్థులకు విలువలు నేర్పించాల్సిన గురువులు ప్రవర్తిస్తున్న తీరు రాష్ట్ర వ్యాప్తంగా వైరల్.పీడీ శ్రీనివాస్ చేసిన ఒళ్ళు బద్ధకం పనులు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఫోటో వైరల్.కే ఎస్ ఎన్, డిగ్రీ కళాశాల పీడీ శ్రీనివాస్ షూ లెస్ ఊడిపోవడంతో ఆ షూ లెస్ పిల్లలతో కట్టించుకోవడంతో వివాదానికి దారి తీసింది.ఒక గురువుగా ఇలాంటి పనులు చేయడం పై ప్రశ్నించిన విద్యార్థి సంఘాలు, తల్లితండ్రులు.ఆ ఘటన కాస్త వైరల్ కావడంతో అత్యంత రహస్యంగా విద్యార్థులతో "కే ఎస్ ఎన్" డిగ్రీ కళాశాల పీడీ శ్రీనివాస్ బేరసారాలు.ఏకంగా విద్యార్థులకు ఫోన్ చేసి మరి వివరణ ఇవ్వాలి అంటు, గురువు గారు అంటు ప్రశంసలు ఇవ్వాలి అని, సినిమా డైలాగులు చెప్తూ విద్యార్థులతో ఫోన్ సంభాషణ.

# కనిపించని కలివికోడి పేరుతో కోట్ల రూపాయలు గోల్ మాల్ -సమగ్ర దర్యాప్తు చేయాలి-సిపిఐ డిమాండ్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో ప్రపంచ ంలోనే అరుదైన కలిగి కోడి నల్లమల ఫారెస్ట్ నందు ఉందని ఆ మండలంలో కొంతమంది సబిదారుల నుండి భూములు తీసుకున్నారని వారికి అరకోరా పరిహారం చెల్లించారని అయితే కొంతమంది చేతివాటం ప్రదర్శిస్తూ నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులు సేకరించి ఒకే వ్యక్తి రెండు చోట్ల ఏ విధంగా లబ్ధి పొందుతారని వారు ప్రశ్నించారు సోమవారం సిపిఐ కార్యాలయం జేవిభవన్లో జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ......ఇప్పటికే దీనిపైన వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నటువంటి నేపథ్యంలో కొంతమంది అవినీతి అక్రమార్కులు అధికార ఆర్థిక దండలతో కోర్టును ఆశ్రయించి కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి తీసుకున్నారని జరిగినటువంటి అవినీతిలో సమగ్రమైన దర్యాప్తు చేపట్టాలని ఇంకా మరిన్ని విషయాలు బయటకు వచ్చే పరిస్థితులు ఉన్నాయని మనసులే మాయం చేస్తూ అబ్రకదబ్ర అన్నచందంగా భూములు లేకపోయినా కలివికోడి పేరుతో పోకపోయినా నకిలీలు సృష్టించిన వైనం
అనేక ఉన్నాయని ఇప్పటికే వన్న మృగాల పేరుట కలివికో%ఎఱ% పేరుతో హెచ్చిస్తున్న డబ్బు వృధా అవుతుందే తప్ప మరొకటి కాదని కనిపించని కలిపి కోడి కోసం కోట్ల రూపాయలు కుమ్మడించడం ఏమిటని అందులో ఇలాంటి అక్రమార్కులు చొరబడి ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తా ఉంటే అరికట్టలేని పాలక ప్రభుత్వాలు అధికార యంత్రాంగం ఏం చేస్తున్నాయని వారు ప్రశ్నించారు కలివికోడి దందా అంతా ఇంతా జరగలేదని అందుకే ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేపట్టి రెవిన్యూ హైకోర్టును తప్పుదోవ పట్టించిన అక్రమార్కుల పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు వారు డిమాండ్ చేశారు ఈ సమస్య అధికారులు పట్టించుకోకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు

# దేవనకొండ నుండి ఆదోనికి మాత్రమే బస్సు సర్వీస్ నడపాలి.

## ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం.

**ఉదయం న్యూస్ :దేవనకొండ డిసెంబర్ 30**



దేవనకొండ నుండి ఆదోనికి మాత్రమే రెండు పూటలా బస్సు సర్వీసును నడపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావును సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు కోరారు. మంగళవారం పత్తికొండ ఆర్టిసి ప్రాంగణంలో సిపిఐ బృందం ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావును కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవనకొండ మండలము నుండి నిత్యం ఆదోనికి రాకపోకల నిమిత్తం ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణం కొనసాగిస్తుంటారని పేర్కొన్నారు. ప్రస్తుతము ఆదోని వయా ఆస్పరి, దేవనకొండ మీదుగా కర్నూలుకు ఒకసారి మాత్రమే సర్వీసు నడుపుతున్నారు. దీనివలన ప్రయాణికులు మధ్యాహ్నం నుండి రాత్రి వరకు బస్సు కోసం వేచి చూసే ధోరణి ఎక్కువగా ఉందన్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో ఆదోనికి ప్రయాణం చేసేవారు తిరిగి వచ్చే సమయంలో పత్తికొండ మీదుగా పత్తికొండ, ఆస్పరి మీదుగా దేవనకొండకు చేరుకుంటున్నారని తెలిపారు. దీనివలన మహిళలు, గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు వ్యయ ప్రయాస ఎదుర్కోవలసి వస్తోందన్నారు. కావున ప్రయాణికుల సౌలభ్యం దృష్ట్యా కేవలము దేవనకొండ నుండి వయా ఆస్పరి మీదుగా ఆదోనికి మాత్రమే బస్సు సర్వీసును కనీసం రెండు పూటలైన నడపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు.. తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం.!

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం చేస్తే కలిగే పుణ్య ఫలం ఏమిటి?
అనంతమైన పుణ్యఫలం అని చెప్పుకోవాలి. భారతీయులు కాంతిని ఆరాధించేటటువంటి వారు. ప్రాఙ్ముఖంగా ప్రయాణించేటటువంటి వారు. దేహంలో ఎప్పుడూ కూడా ఎడమ భాగాన్ని కుడి భాగం నియంత్రిస్తూ ఉంటుంది. వామ భాగం స్త్రీ సంబంధితమైనటువంటి భాగం. ప్రేమ, పారమార్థిక దృష్టి, లౌకిక సుఖములు, ఆనందములు ఇవన్నీ కూడా ఉత్తర దిక్భాగంలో ఉంటాయి. వీటన్నింటినీ నియంత్రించేది ఎడమ భాగం. అలాగే మన దృష్టి కూడా నిరంతరం ఎడమ వైపుకే ప్రసరిస్తూ ఉంటుంది. ఉత్తర దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంది. అన్నింటికంటే మించి ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అనుకుంటే ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము %ఖఇఅశ్రీ% అంటారు దానిని. అది దీనికి వ్యతిరేకంగా తిరుగుతూ ఉంటుంది. ఈ విశ్వము దక్షిణం వైపునుంచి ఉత్తరం వైపుకు %ఖ్‌అ ఎశ్రీశీఎిఎఱంవ% తిరుగుతూండగా అందులోని అంతర్భాగం ఉత్తరం వైపునుంచి దక్షిణానికి %ఎశ్రీశీఎిఎఱంవ% తిరుగుతుంది. "ప్రాగ్ ఆరభ్య దక్షిణేణ వర్తనం" మన హిందూ ధర్మంలో అందుకోసమే ఆలయానికి వెళ్తే ప్రదక్షిణ చేయాలి-ప్రాగ్ ఆరభ్య దక్షిణేన వర్తనం. ఉత్తరంగా, ఈశాన్యంగా, తూర్పుగా, ఆగ్నేయం, దక్షిణం ఇలా ప్రదక్షిణ చేస్తూ ఉంటాం. కనుక ఈ రెండింటి మధ్య ఉండే వైరుధ్యం వల్ల కలిగిన ఆకర్షణ శక్తి చేత మనం ఈ భూమిమీద అంటిపెట్టుకొని ఉన్నాం దానికే భూమ్యాకర్షణ శక్తి అని పేరు.
ఈరోజున ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి. అనేటటువంటి రహస్యాన్ని కనుగొన్న ప్రాచీనులు ఈ అంశాలన్నీ కూడా శాస్త్రోక్తంగా చెప్తే అందరికీ అర్థం అవుతాయో లేదో అనే ఉద్దేశ్యంతో కథలను జోడించి విభీషణ శరణాగతి కథ, వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి ఈనాడు మనకు దర్శనమిస్తాడు. మూడు కోట్లతో రంగధాముని దర్శనమిస్తాడు. ఇలా చెప్పి ఆలయాలవైపు మనల్ని మరల్చారు. స్వామి దర్శనం చేసుకోండి అంటూ అనుజ్ఞనిచ్చారు. మన ప్రయత్నం కాకుండా గురువుతో ప్రయత్నం కావాలి. స్వప్రయత్నం కూడదు అంటుంది ధర్మము. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడుట. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసినది ఏమున్నది? ఈ లోకంతో భవ బంధనాలనుంచి విముక్తి. మోక్షము అంటే "ముచిల్ మోక్షణే" అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించుకోవడము అని అర్థం. అందుకే ఉత్తర దిశ ఇంత ప్రాముఖ్యం కలది, ఇంతగా విశేషత ఈ పండుగకు ఉన్నది.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# వైభవంగా ముక్కోటిఏకాదశి ఉత్సవం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



ముక్కోటిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక ఉత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వేకువజామున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజాదికాలు, రావణవాహనసేవ నిర్వహించారు.ఉదయం గం.3.00లకు ఆలయద్వారాలను తెరచి మంగళవాయిద్యాల అనంతరం గం.3.30ని!!లకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించబడింది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రాత:కాల పూజలు జరిపించి గం.4.30!!లకు స్వామివారికి, తరువాత అమ్మవారికి మహా మంగళ హారతులు జరిపించబడ్డాయి.
మహా మంగళహారతుల తరువాత శ్రీ స్వామి అమ్మవార్లఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపములో ఉత్తర ముఖంగా వేంచేబు చేయించి విశేష పూజాదికాలను జరిపించబడ్డాయి. ఈ పూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ఉత్సవసంకల్పాన్ని పఠించారు. ఈ ఉత్సవ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, జనులందరికీ సుఖసంతోషాలు కలగాలని, ప్రమాదాలు, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని చెప్పబడింది. అనంతరం ఉత్సవపూజాదికాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. మహాగణపతి పూజ తరువాత శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ఈ ఉత్సవంలో భాగంగానే ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండప ఉత్తర ద్వారం నుండి వెలుపలకు తోడ్కొనివచ్చి ఆలయ ఉత్తరభాగంలోనే రావణ వాహనంపై ఆశీనులను చేయించి రావణవాహనసేవ జరిపించబడింది. తరువాత రావణవాహనంపై స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి వెలుపలకు తీసుకువచ్చి గ్రామోత్సవం జరిపించబడింది.
ప్రతీ ఉత్సవంలో ఆలయ మహాద్వారమైన తూర్పుద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళే స్వామిఅమ్మవార్లు సంవత్సరంలో రెండు పర్యాయాలు మాత్రమే ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళడం విశేషం. ముక్కోటి ఏకాదశి రోజున మరియు శివముక్కోటి రోజున (వార్షిక ఆరుద్రోత్సవం రోజున) ఈ విధంగా శ్రీస్వామిఅమ్మవార్లు ఆలయ ఉత్తరద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్తారు.
కాగా గ్రామోత్సవం తరువాత కూడా భక్తులు స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు వీలుగా ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున (బలిపీఠం సమీపంలో) వేంచేబు చేయించారు.శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభమైన తరువాత భక్తులను దర్శనానికి, ఆర్జితసేవలకు అనుమతించడం జరిగింది.
ఈ ఉత్సవంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు కె.శివప్రసాద్‌స్వామి, స్థానాచార్యులు ( అధ్యాపక) ఎం. పూర్ణానంద ఆరాధ్యులు, సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణశర్మ, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



నెలలో ఒకరోజు చెంచు గిరిజన భక్తులకు ఉచితంగా శ్రీస్వామివారి స్పర్శదర్శనంముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ రోజు ప్రారంభమైన కార్యక్రమందర్శనానంతరం చెంచు భక్తులకు అన్నప్రసాదాలను ఏర్పాటు చేసిన దేవస్థానందేవస్థానం కల్పించిన అవకాశం పట్ల హర్షం వ్యక్తం చేసిన చెంచు గిరిజనులుప్రతీ నెలలోనూ ఒకరోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం రోజు ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.
ఈ రోజు ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు. ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు వారికి ఆహ్వానం పలికారు.
తరువాత చెంచు భక్తులందరు కూడా ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణను చేశారు. అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి వారికి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, అమ్మవారి దర్శనాలను చేయించారు.
అనంతరం అన్నప్రసాదవితరణ భవనములో చెంచు భక్తులందరికీ కూడా అన్నప్రసాదాలను ఏర్పాటు చేయబడ్డాయి. ధర్మకర్తలమండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారివారు కూడా చెంచు భక్తులతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు.
స్థానిక మేకలబండ గిరిజనులతో పాటు పలు ఇతర గూడెములకు చెందిన చెంచు భక్తులకు కూడా ఈ రోజు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ తాము పదవీబాధ్యతలను స్వీకరించిన వెంటనే స్థానిక మేకలబండ చెంచుగూడెములను సందర్శించానన్నారు. ఆ సందర్భంలో చెంచు భక్తులు తమకు స్వామివారి స్పర్శదర్శనాన్ని కల్పించవలసినదిగా కోరడం జరిగిందన్నారు. తదనుగుణంగా ధర్మకర్తల మండలి సమావేశంలో చెంచుభక్తులకు నెలలో ఒకరోజున ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించాలని ధర్మకర్తల మండలి సమావేశములో తీర్మానించడం జరిగిందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. శ్రీశైలక్షేత్ర సంస్కృతీ సంప్రదాయాలలో చెంచు భక్తులకు ఎంతో ప్రత్యేక స్థానము ఉందన్నారు. తరువాత కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ చెంచు భక్తులు శ్రీ భ్రమరాంబాదేవివారిని తమ కూతురిగా, శ్రీ మల్లికార్జునస్వామివారిని తమ అల్లునిడిగా భావిస్తారన్నారు. దేవస్థానంలో జరిగే ఆయా ఉత్సవాలలో గ్రామోత్సవం నందు ప్రత్యేకంగా చెంచుల సంప్రదాయ నృత్యాలను దేవస్థానం ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అలాగే ప్రతీ సంవత్సరం శ్రావణమాసంలో జరిగే సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో చెంచులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరుగుతోందన్నారు. ఇటీవల కార్తికమాసంలో జరిగిన కోటీదీపోత్సవ కార్యక్రమంలో కూడా గిరిజన చెంచు మహిళలను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందన్నారు. శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకుంటున్నామన్నారు.
అనంతరం కార్యక్రమములో పాల్గొన్న స్థానిక మేకలబండకు చెందిన ధర్మకర్తల మండలి సభ్యురాలు శ్రీమతి జి. గంగమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ధర్మకర్తల మండలి మరియు దేవస్థానం అధికారులు చెంచులకు కల్పించిన అవకాశం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థానిక చెంచు భక్తుల పూర్వీకులందరు కూడా క్షేత్రానికి ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా పలువురు చెంచు భక్తులు తమకు కల్పించిన ఈ అవకాశం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రీశైలక్షేత్రంలో చెంచుగిరిజనులైన మాకు గల అనుబంధాన్ని గుర్తించి దేవస్థానం నెలలో ఒకరోజు ప్రత్యేకంగా ఉచిత దర్శనం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. గతంలో చాలాసార్లు స్వామివారి అలంకార దర్శనాన్ని మాత్రమే చేసుకోవడం జరిగింది. అయితే ఈ ప్రత్యేక అవకాశం కల్పించడం వల్ల శ్రీస్వామివారిని స్వయంగా ముట్టుకుని దర్శించుకోగలిగాం. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ధర్మకర్తల మండలికి మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జి. మల్లయ్య, మేకలబండ వారు తెలిపారు.






# నెహ్రూ స్టేడియం కూల్చివేతకు గ్రీన్ సిగ్నల్

## టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసం

టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసం సృష్టించాడు. జైపూర్ వేదికగా జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ఈ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 60 నిమిషాల వ్యవధిలో ఏకంగా 45 సిక్సర్లు బాది ప్రత్యర్థి బౌలర్లకు ముందస్తు హెచ్చరికలు పంపాడు. విజయ్ హజారే ట్రోఫీలో పంజాబ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అభిషేక్ శర్మ.. ఆదివారం ఉదయం జైపూర్ శివార్లలోని క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ శర్మ సిక్సర్ల సునామీ సృష్టించాడు. బౌలర్లపై 'రుద్ర తాండవం' చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ శర్మ హిట్టింగ్‌పైనే దృష్టి సారించాడు. సుమారు గంట పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసిన అభిషేక్ శర్మ.. ఒక్క బంతిని కూడా డిఫెండ్ చేయలేదు. ఆఫ్-స్పిన్, లెగ్-స్పిన్ అని తేడా లేకుండా బౌలర్లు వేసిన బంతులని స్టాండ్స్‌లోకి పంపాడు.అభిషేక్ శర్మ సిక్సర్ల ధాటికి కనీసం 5 బంతులు మైదానానికి ఆనుకుని ఉన్న అపార్ట్‌మెంట్స్‌లో పడ్డాయి. ముఖ్యంగా 'ఎక్స్‌ట్రా కవర్' దిశగా అభిషేక్ ఆడిన ఇన్ సైడ్-ఔట్ షాట్లు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి.అభిషేక్ పూర్తిగా ఎక్స్‌ట్రా కవర్ మీదుగా సిక్సర్లు బాదడంతో పంజాబ్ హెడ్ కోచ్ సందీప్ శర్మ పంజాబీలో సరదాగా స్పందించాడు. 'ఏంటి అభిషేక్.. ఎక్స్‌ట్రా కవర్ సిక్సర్లతోనే సెంచరీ చేస్తావా?'అని చమత్కరించగా.. అభిషేక్ తనదైన శైలిలో నవ్వుతూ మరో సిక్సర్‌తో బదులిచ్చాడు. ప్రాక్టీస్ మొదలైన 10 నిమిషాలకే అభిషేక్ తన హిట్టింగ్ మొదలుపెట్టాడు. సహచర ఆటగాడు గౌరవ్ చౌదరిని "ఫీల్డింగ్ సెటప్ ఎలా ఉంది?" అని ఒక ఊహాత్మక ప్రశ్న అడిగి, దానికి అనుగుణంగా బంతిని స్టాండ్‌కు తరలించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఈ గంట సేపట్లో ఆయన కేవలం 3 లేదా 4 సార్లు మాత్రమే ఔట్ అయ్యారు. అది కూడా డిఫెన్స్ ఆడటానికి ప్రయత్నించినప్పుడే కావడం గమనార్హం. 25 ఏళ్ల అభిషేక్ శర్మ చూపించిన ఈ విధ్వంసం రాబోయే అంతర్జాతీయ మ్యాచుల్లో టీమిండియా పవర్ ప్లేలో ఏ రేంజ్‌లో చెలరేగబోతుందో చెప్పడానికి సంకేతం. న్యూజిలాండ్‌తో జరగబోయే అప్‌కమింగ్ టీ20 సిరీస్‌లో అభిషేక్ శర్మ ఈ దూకుడు కొనసాగించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను పదవి నుంచి తొలగిస్తున్నారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. కివీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ ఓడిపోవడం, ఆపై వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోవడంతో గంభీర్ కోచింగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో ఆయనను తప్పించి కొత్త కోచ్‌ను తెస్తున్నారని ప్రచారం జరిగింది. అయితే ఈ రూమర్లపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఘాటుగా స్పందించింది.బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఈ వ్యవహారంపై నోరు విప్పారు. గంభీర్‌ను తొలగిస్తున్నారనేది కేవలం మీడియా సృష్టి అని కొట్టిపారేశారు. "కోచ్ మార్పు గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవం. మా వద్ద అలాంటి ప్లాన్ ఏదీ లేదు. గంభీర్ పదవికి ఎలాంటి ఢోకా లేదు" అని ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. దీంతో గంభీర్ ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.అంతకుముందు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా కూడా ఇదే విషయంపై స్పందించారు. గంభీర్‌ను తీసేస్తున్నారనే వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, ఇదంతా ఎవరో కల్పించిన కట్టుకథ అని ఆయన మండిపడ్డారు. కొన్ని మీడియా సంస్థలు కావాలనే తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నాయని, టీమ్ ఇండియా కొత్త కోచ్ కోసం తాము ఎలాంటి అన్వేషణ చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు.టెస్టుల్లో పరాజయాలను పక్కన పెట్టి, టీమిండియా ఇప్పుడు వైట్ బాల్ క్రికెట్‌పై దృష్టి సారించనుంది. ముఖ్యంగా 2026లో జరగబోయే టీ20 వరల్డ్ కప్ భారత్‌కు చాలా కీలకం. ఈ మెగా టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచి తన టైటిల్‌ను కాపాడుకోవాలని టీమ్ ఇండియా పట్టుదలతో ఉంది. గంభీర్ పర్యవేక్షణలోనే జట్టు ఈ టోర్నీకి సిద్ధం కానుంది. మొత్తానికి బీసీసీఐ ఇచ్చిన ఈ క్లారిటీతో కోచ్ మార్పుపై జరుగుతున్న చర్చకు తెరపడింది. ఇప్పుడు అందరి దృష్టి గంభీర్ సారథ్యంలో భారత్ మళ్ళీ విజయాల బాట ఎలా పడుతుంది అనే అంశంపైనే ఉంది.



## కోచ్ తొలగింపు ఉత్తి పుకార్లే..

అసోం క్రీడా చరిత్రలో ఒక శకం ముగియబోతోంది. దాదాపు 60 ఏళ్ల పాటు ఎన్నో అద్భుత ఘట్టాలకు వేదికగా నిలిచిన గువాహటిలోని నెహ్రూ స్టేడియం త్వరలోనే కనుమరుగు కానుంది. అసోం క్రీడలకు ఒక గుండెలా నిలిచిన ఈ స్టేడియాన్ని పూర్తిగా కూల్చివేసి, దాని స్థానంలో అత్యాధునిక హంగులతో కొత్త స్టేడియాన్ని నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ భారీ మార్పుకు అసోం క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. పాత జ్ఞాపకాలను చెరిపేసి సరికొత్త ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్?గా దీన్ని మార్చబోతున్నారు.ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాలను పూర్తిగా తొలగించి, ఫిఫా అలాగే ఒలింపిక్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఈ కొత్త స్టేడియాన్ని తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం అసోం ప్రభుత్వం ఏకంగా రూ. 765 కోట్లు కేటాయించింది. ఈ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి దక్కించుకుంది. పాత స్టేడియం స్థానంలో ఫుట్ బాల్ గ్రౌండ్, ప్రాక్టీస్ ఫీల్డ్స్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి



ఆధునిక సౌకర్యాలు రాబోతున్నాయి. అయితే కొత్త స్టేడియానికి పేరు మార్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అసలు ఈ స్టేడియం కథ 1962లో మొదలైంది. 1962 జూలై 16న అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీద దీన్ని ప్రారంభించారు. దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ స్టేడియం అప్పట్లో ఈశాన్య భారతంలోనే అతిపెద్ద ఔట్ డోర్ స్టేడియంగా పేరు తెచ్చుకుంది. అసోం క్రికెట్ అసోసియేషన్?కు, అక్కడి క్రీడాకారులకు ఇది ఎంతోకాలం ప్రధాన కేంద్రంగా సేవలు అందించింది. రాధా గోవింద బారువా వంటి ప్రముఖులు దీని నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు.క్రికెట్ అభిమానులకు ఈ స్టేడియంతో విడదీయరాని అనుబంధం ఉంది. 1983లో ఇక్కడ భారత్, వెస్టిండీస్ మధ్య తొలి వన్డే మ్యాచ్ జరిగింది. మొత్తంగా 14 అంతర్జాతీయ వన్డేలకు ఈ మైదానం ఆతిథ్యం ఇచ్చింది. సచిన్ తెందూల్కర్, కపిల్ దేవ్, సునీల్ గావస్కర్, వివియన్ రిచర్డ్స్, సౌరభ్ గంగూలీ వంటి దిగ్గజాలు ఇక్కడ ఆడారు. చివరిసారిగా 2010లో భారత్- న్యూజిలాండ్ మధ్య ఇక్కడ మ్యాచ్ జరిగింది. కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్ బాల్ చరిత్ర కూడా ఈ స్టేడియానికి ఉంది. కేవలం క్రికెట్, ఫుట్?బాల్ మాత్రమే కాకుండా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, జూడో వంటి అనేక క్రీడలకు ఇది ప్రధాన వేదికగా నిలిచింది. అసోం స్పోర్టింగ్ లైఫ్?కు ఇది సెంటర్ పాయింట్ అని చెప్పవచ్చు. క్రీడలతో పాటు లతా మంగేష్కర్, మహమ్మద్ రఫీ వంటి గాయకుల కచేరీలు, రాజకీయ సభలు కూడా ఇక్కడ జరిగాయి. గత ఆరు దశాబ్దాలుగా అసోం ప్రజల సామాజిక జీవితంలో ఈ నెహ్రూ స్టేడియం ఒక భాగమైపోయింది.ఇప్పుడు పునర్నిర్మాణ పనుల కోసం డిసెంబర్ 25 లోపు స్టేడియం కాంప్లెక్స్?లోని ఆఫీసులన్నీ ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కొత్తగా రాబోయే స్టేడియంలో సుమారు 25 వేల మంది కూర్చునే సామర్థ్యం ఉంటుంది. ఆడిటోరియం, స్పోర్ట్స్ హాస్టల్, కమర్షియల్ స్పేస్ లు కూడా ఇందులో ఉంటాయి. పాత స్టేడియం కూలిపోయినా, అది మిగిల్చిన క్రీడా జ్ఞాపకాలు మాత్రం చరిత్ర పుటల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి.

## సొంత బోర్డుపై దావా వేసిన సౌతాఫ్రికా క్రికెటర్!

సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు(సీఎస్ఏ)పై ఆ జట్టు సీనియర్ ప్లేయర్ తబ్రైజ్ షమ్సీ దావా వేసాడు. ఈ న్యాయ పోరాటంలో అతనికి అనుకూలంగా తీర్పు రావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక ఆటగాడు తమ సొంత బోర్డుపై న్యాయ పోరాటం చేసి ఊరట పొందడం ఇదే తొలిసారి.యూఏఈ వేదికగా జరుగుతున్న ఐఎల్‌టీ20లో ఆడేందుకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్ఓసీ) గడువును పెంచాలని కోరుతూ షమ్సీ దాఖలు చేసిన పిటిషన్‌పై జోహన్నెస్‌బర్గ్ హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. షమ్సీ ఈ ఏడాది ఆరంభంలోనే సౌతాఫ్రికా20 ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌తో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాడు. ఆ తర్వాత ఆయన గల్ఫ్ జెయింట్స్ తరఫున ఐఎల్‌టీ20 ఆడేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అయితే ఐఎల్‌టీ20 ఆడేందుకు సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు ఎన్ఓసీ జారీ చేసింది. కానీ డిసెంబర్ 19 వరకే ఇచ్చింది. జనవరి 4న జరిగే ఐఎల్‌టీ20 ఫైనల్ వరకు ఆడేందుకు అతనికి అనుమతి నిరాకరించింది.సౌతాఫ్రికా క్రికెట్ బోర్డుతో షంసీ జరపిన చర్చలు సఫలం కాకపోవడంతో అతను హైకోర్టును ఆశ్రయించాడు. అతని పిటిషన్‌ను విచారించిన కోర్టు జనవరి 4 వరకు ఎన్ఓసీని పొడిగించడమే కాకుండా.. షమ్సీకి అయిన లీగల్ ఖర్చులను కూడా చెల్లించాలని సౌతాఫ్రికా క్రికెట్ బోర్డును ఆదేశించింది.ఈ తీర్పుపై షమ్సీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. 'కోర్టు నా పరిస్థితిని అర్థం చేసుకుని ఊరటనిచ్చినందుకు కృతజ్ఞతలు. బోర్డుపై కేసు వేయడం నాకు ఇష్టం లేదు. కానీ నా కెరీర్, కుటుంబ భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం తప్పలేదు. ఇది కేవలం డబ్బు కోసం చేస్తున్న పని కాదు. నా వృత్తిపరమైన బాధ్యతలను నెరవేర్చుకోవడం కోసమే. నేను ఇప్పటికీ సౌతాఫ్రికా జట్టుకు ఆడేందుకు సిద్ధంగానే ఉన్నాను.'అని షంసీ తెలిపాడు.







## 50 రికార్డులు నెలకొల్పిన రోహిత్ శర్మ

రోహిత్ శర్మకు 2025 సంవత్సరం అద్భుతంగా కలిసొచ్చింది. అతడి కెప్టెన్సీలో భారత్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను అందించాడు. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై రోహిత్ 76 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. అందుకుగానూ అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. రోహిత్ శర్మ ఈ ఏడాది షాహిద్ అఫ్రిది పేరిట ఉన్న ఒక పెద్ద రికార్డును బద్దలు కొట్టాడు. పాకిస్థాన్ బ్యాట్స్‌మెన్ గత 10 సంవత్సరాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాట్స్‌మెన్‌గా రోహిత్ నిలిచాడు. రోహిత్ ఖాతాలో ప్రస్తుతం 355 వన్డే సిక్స్‌లు ఉన్నాయి. అఫ్రిది 351 సిక్స్‌లు కొట్టాడు.రోహిత్ శర్మ సేనా దేశాలలో (దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతను మొత్తం 14 వన్డే సెంచరీలు సాధించాడు.భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్ (15,933). ఓపెనర్‌గా భారత్ తరపున సంయుక్తంగా అత్యధిక సెంచరీలు (45). సచిన్ సైతం ఓపెనర్‌గా ఇదే రికార్డ్.

## కెప్టెన్‌గా మళ్లీ రోహిత్ శర్మ..?

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి వన్డే సారథ్య బాధ్యతలు చేపట్టబోతున్నాడా? టీ20 జట్టు నుంచి తప్పించిన శుభ్‌మన్ గిల్ వన్డే కెప్టెన్సీపై వేటు పడనుందా? అంటే సోషల్ మీడియాలో అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ ఏడాదే కెప్టెన్‌గా రోహిత్ శర్మ ప్రయాణానికి తెరదించుతూ.. కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ నియమించిన సంగతి తెలిసిందే.ఆస్ట్రేలియా పర్యటనతో శుభ్‌మన్ గిల్ వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో సెలెక్టర్లు వివరణ ఇచ్చారు. వన్డే ప్రపంచకప్ 2027 వరకు కోహ్లీ, రోహిత్ జట్టులో కొనసాగడంపై సందేహాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కొత్త సారథిని సిద్ధంచేయాలనుకున్నామని చెప్పారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే సారథ్య బాధ్యతలు అప్పగించారు. అయితే శుభ్‌మన్ గిల్ ఇటీవల పేలవ ఫామ్‌తో పాటు ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నాడు. దాంతో అతను టీ20 ప్రపంచకప్ 2026 ఎంపిక చేయలేదు. టీమ్ కాంబినేషన్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టం చేశాడు. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు.

## అండర్- 19 వరల్డ్‌కప్ కెప్టెన్‌గా ఆయూశ్ మాత్రే

## అండర్- 19 వరల్డ్‌కప్ భారత్ జట్టు ప్రకటన




: 2026 అండర్ 19 వరల్డ్?కప్ టోర్నమెంట్‌కు భారత జట్టును బీసీసీఐ తాజాగా ప్రకటించింది. 15 మందితో కూడిన జట్టును బోర్డు శనివారం అనౌన్స్? చేసింది. ఈ జట్టుకు ఆయూశ్ మాత్రే కెప్టెన్?గా వ్యవహరించనున్నాడు. విహాన్ మల్హోత్ర వైస్? కెప్టెన్?గా ఎంపికైయ్యాడు. ఈ జట్టులో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కూడా ఉన్నాడు. అయితే వరల్డ్?కప్? కంటే ముందు యంగ్ టీమ్ఇండియా, సౌతాఫ్రికాతో వన్డే సిరీస్?లో ఆడనుంది. ఆ సిరీస్?కు కూడా ఇదే జట్టుతో భారత్? బరిలోకి దిగనుంది.కాగా, ఈ వరల్డ్?కప్ టోర్నమెంట్ జనవరి 15న ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 06న ఫైనల్?తో ముగుస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీకి జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. 5సార్లు ఛాంపియన్ అయిన టీమ్ఇండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరెట్?గా బరిలోకి దిగనుంది. భారత్ గ్రూప్ బీలో ఉంది. భారత్?తోపాటు ఈ గ్రూప్?లో న్యూజిలాండ్, యుఎస్ఏ మరియు బంగ్లాదేశ్ ఉన్నాయి.ఈ టోర్నమెంట్?లో భారత్?సహా 16 జట్లు పాల్గొననున్నాయి. ఈ జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ముందుగా గ్రూప్ మ్యాచ్?లు నిర్వహిస్తారు. తర్వాత ఆ తర్వాత సూపర్ సిక్స్ దశ మ్యాచ్?లు ఉంటాయి. ఆ తర్వాత సెమీ- ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్?లు జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్?లు హరారే ఆతిథ్యమివ్వనుంది.ఈ వరల్డ్?కప్?లో భారత్ తన తొలి మ్యాచ్? %ఖూూ%తో ఆడనుంది. జనవరి 15న బులావాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఈ మ్యాచ్? ఆడనుంది. ఆ తర్వాత కూడా అదే వేదికపై 17న బంగ్లాదేశ్‌తో, జనవరి 24న న్యూజిలాండ్‌తో టీమ్ఇండియా గ్రూప్ మ్యాచ్‌లు ఆడనుంది. కాగా, అండర్ 19 వరల్డ్?కప్?లో టీమ్ఇండియా ఇప్పటిదాకా ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 2000, 2008, 2012, 2018, 2022 ఎడిషన్లలో భారత్ టైటిళ్లు నెగ్గింది. నాలుగుసార్లు రన్నరప్?గా నిలిచింది. ఆయుశ్ మత్రే, విహాన్ మల్హోత్ర ఇద్దరు ఆటగాళ్లు మణికట్టు గాయాలకు గురయ్యారు. దీంతో దక్షిణాఫ్రికా పర్యటనకు ఈ ఇద్దరూ దూరం కానున్నారు. దీంతో ఈ సిరీస్?కు వైభవ్ కెప్టెన్?గా వ్యవహరించనున్నాడు. ఇక ఆయూశ్, విహాన్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కొన్ని రోజులు ఉండి చికిత్స తీసుకుంటారు. అయితే అండర్- 19 ప్రపంచ కప్ సమయానికి మళ్లీ ఈ ఇద్దరూ జట్టులో చేరతారు.భారత్?కు ఇప్పటికాదా ఐదుగురు కెప్టెన్లు అండర్ - 19 టైటిల్ అందించారు. గతంలో మహ్మద్ కైఫ్ (2000), విరాట్ కోహ్లీ (2008), ఉన్ముక్త్ చంద్ (2012), పృథ్వీ షా (2018), యష్ దుల్ (2022) టీమ్ఇండియాను ఛాంపియన్?గా నిలిపారు. ఇప్పుడు ఈ లిస్ట్?లో ఆయూశ్ మాత్రే కూడా చేరాలని టీమ్ఇండియా ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# ద్వారకా తిరుమలలో వైభవంగా గిరప్రదక్షిణ

## స్వామి నిజరూప దర్శనంతో పులకించిన భక్తులు

ద్వారకా తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ద్వారకా తిరుమల క్షేత్రంలో గిరి ప్రదక్షిణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం భక్తులకు స్వామి నిజరూప దర్శనం కల్పించారు. గిరి ప్రదక్షిణ ముగిసిన భక్తులకు, గోవింద స్వాములకు శ్రీవారి నిజరూప దర్శన భాగ్యం కల్పించారు. దీంతో దర్శన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు ముక్కోటికి ముందు రోజు స్వామివారిని నిజరూపంలో దర్శించి పునీతులయ్యారు. ఆలయ ఈఈ భాస్కర్, డీఈ సూర్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అంతకుముందు ఆలయ తొలిమెట్టు వద్ద నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ శేషాచల పర్వతం చుట్టూ 6 కిలోమీటర్లు సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో పాటు గోవింద స్వాములు భక్తిభావంతో కొండ చుట్టూ ప్రదక్షిణ చేశారు. సుమారు 25 వేల మందికి పైగా భక్తులు తరలి రావడంతో గిరిప్రక్షిణ మార్గం అంతా భక్తులతో నిండిపోయింది. తొలుత శ్రీవారి ప్రచార రథాన్ని రంగు రంగుల సుంగంధ పరిమళాలు వెదజల్లే పుష్పమాలికలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం ప్రచార రథంలో కొలువైన స్వామివారికి ఆలయ అర్చకులు, పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త నివృతరావు, ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి కలిసి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు, గోవింద స్వాములు స్వామివారి శరణు వేడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో శేషాచల పర్వతం చుట్టూ ప్రదక్షిణ చేశారు. శ్రీవారి ప్రచార రథం వెనక, ముందు కూడా భక్తులు బారులు తీరారు. ప్రచార రథంలో కొలువుదీరిన స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించిన భక్తకోటి పరమ ఆనందాన్ని పొందింది. గిరి ప్రదక్షిణలో భక్తుల దర్శనార్థం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు కొలువైన ప్రత్యేక రథం ఆకట్టుకుంది. గిరి ప్రదక్షిణకు ముందు అశ్వాలు, ఏనుగు, గోవుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సన్నాయి వాయిద్యాలు, కోలాటాలు, భజనలు ఆకట్టుకున్నాయి.

# ఎపిలో మందుబాబులకు శుభవార్త

## రాత్రి 12 గంటల వరకు మద్యం విక్రయాలు

అమరావ: నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మద్యం విక్రయాలు, సేవల సమయాలను పొడిగించేందుకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి మంజూరు చేశారు. ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక అనుమతుల ప్రకారం.. డిసెంబర్ 31 మరియు జనవరి 1 రాత్రుల్లో మద్యం దుకాణాలు అర్ధరాత్రి 12 గంటల వరకు విక్రయించవచ్చు. అలాగే బార్లు, (ఇన్-హౌస్) లైసెన్సులు కలిగిన ఏపీ టూరిజం

డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలకు రాత్రి 1 గంట వరకు మద్యం విక్రయాలు, సర్వీస్‌కు అనుమతి ఇచ్చారు. గత ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా అమలు చేసిన విధానాన్నే ఈ ఏడాదీ కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల అమలుకు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్లు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పేర్కొంది.

# ఎపిలో ఆర్యవైశ్యులకు రక్షణ ఏదీ

## మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవేదన

అమరావతి:ఆర్యవైశ్యులపై ఈ ప్రభుత్వంలో వేధింపులు పెరిగిపోయాయని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పొదిలిలో అవినాష్ అనే యువకుడుపై ఎస్ఐ రక్తం వచ్చేలా కొట్టాడని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందితే ఆయన తండ్రి కోటేశ్వర రావును కొట్టారని మండిపడ్డారు. పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైశ్యులపై కక్ష్య సాధింపు, పోలీసుల వేధింపులు పెరిగిపోయాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు రక్షణ లేదని వెల్లంపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులు అంతా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తాం. పిడుగురాళ్ళలో జ్యోతి అనే మహిళపై పోలీస్ స్టేషన్లో బలవంతంగా సంతకాలు తీసుకుని వేధించారు. వైశ్యులపై పోలీస్ వేధింపులు పెరిగిపోయాయి. వ్యాపారస్తులకు, ఆర్యవైశ్యలకు భద్రత కల్పించండి. తిరుమలలో పరిపాలన గాడి తప్పింది. తిరుమలలో టీడీపీ నేతలు టికెట్లకే పరిమితం అవుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా అంటే కూడా తప్పుడు కేసులు పెడుతున్నారు, వేధింపులకు గురి చేస్తున్నారు. తప్పు చేస్తే శిక్షించండి. తప్పుడు కేసులు పెడితే మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు 2.నీ చర్యలు తప్పవు' అని మాజీ మంత్రి వెల్లంపల్లి హెచ్చరించారు.

# ప్రేమ విఫలం కావడంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

అనకాపల్లి:అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. తాను ఓ యువకుడిని ప్రేమిస్తున్నానని, అతను లేకుండా జీవించలేనని సూసైడ్ నోట్ రాసి ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తాను మరో యువకుడిని ప్రేమిస్తున్నానని అనుకొని మొదట ప్రేమించిన వ్యక్తి మాట్లాడటం లేదని, తన తల్లిదండ్రులకు చెడ్డ పేరు రాకూడదనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లేఖలో ఆమె పేర్కొంది. ఇదిలా ఉంటే పుస్తకాలు కొనుక్కోవడానికి వెళ్లిన తన కుమార్తె ఓ యువకుడితో గొడవ పడటం గమనించామని, ఈ కారణంతోనే ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పంచనామా చేసి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో బిఆర్ఎస్

## గట్టిగా తిప్పి కొట్టాలన్న సిఎం రేవంత్

హైదరాబాద్ భారత రాష్ట్ర సమితి తన ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రులతో సీఎం భేటీ సందర్భంగా సభలో ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు మంత్రులు సమాయత్తం కావాలన్నారు. జిల్లాల వారీగా మంత్రులు ఎదురుదాడికి సిద్ధం కావాలని సూచించారు. సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ముఖ్యం అన్నారు. ప్రతిపక్షం అడిగే ప్రతీ అంశానికి సమాధానం ఇవ్వాలన్నారు. జనవరి 4 వరకు సభ జరిగే అవకాశం ఉందన్నారు. మరోవైపు స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం ప్రారంభమైంది. దీనికి మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ తరఫున హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో అసెంబ్లీ పని దినాలు, అజెండా ఖరారుపై చర్చించారు.

# సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ

## మహిళ ఫిర్యాదుతో ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్ అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక



హైదరాబాద్:సైబర్ మోసాలపై పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నా, తరచూ హెచ్చరికలు చేస్తున్నా... ఎక్కడో ఒక చోట అమాయకులు సైబర్ కేటుగాళ్ల బారిన పడుతునే ఉన్నారు. తాజాగా ఓ బాధితురాలకి సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించి భారీగా నగదు దోచుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఓ బాధితురాలని డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి 95 లక్షల 75 వేల రూపాయల మోసం చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆమె ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి కేటుగాళ్ల ఆట కట్టించారు. ఈ కేసులో గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. డిసెంబర్ 13వ తేదీన డిజిటల్ అరెస్టుకు గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేటుగాళ్ల కదలికలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే నిందితులు భావ్‌నగర్‌కు చెందిన సయ్యద్ సోయబ్, బెలీం అనాస్‌లను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ అధికారులుగా నటించి మహిళను భయపెట్టారు మోసగాళ్లు. భర్తపై కేసు ఉందని అంటూ బెదిరింపులు, నకిలీ కాల్స్ చేశారు నేరస్తులు. కరెన్సీ వెరిఫికేషన్ పేరుతో డబ్బు బదిలీలు చేశారు. మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు విత్‌డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత దుబాయ్‌కు హవాలా మార్గంలో నగదు బదిలీ చేశారు. మొత్తం 22 సైబర్ కేసుల్లో నిందితులు ఇద్దరు బ్యాంక్ ఖాతాలు వాడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు సుమారుగా రూ.3.5 కోట్ల లావాదేవీలు చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నిందితుల దగ్గరి నుంచి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపించే మొయిల్స్‌ను క్లిక్ చేయొద్దని కోరారు. అమాయకులను మోసగించే సైబర్ క్రిమినల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సనాతన హిందూ ధర్మపరిరక్షణ

## దారితప్పిన వాళ్లకు అఖండ-2 కనువిప్పు కావాలి

## బోయపాటితో కలసి మూవీని వీక్షించిన బండి సంజయ్



హైదరాబాద్: ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ -2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్‌ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి 'అఖండ 2 -తాండవం' సినిమాను బండి సంజయ్ సోమవారం వీక్షించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, అధికార ప్రతినిధి జె.సంగప్ప, జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్‌తో సహా పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్‌తో కలిసి ఈ సినిమాను చూశారు. అనంతరం బోయపాటితో కలిసి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు.

'అఖండ- 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లు ఉన్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే... దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా చూపించిన సినిమా అఖండ- 2. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే... ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవారే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ -2 తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడుపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలని అఖండ-2 చెబుతోంది' అని బండి సంజయ్ ప్రశంసించారు.

'భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే.... సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే.. ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి

వ్యాక్సిన్ అందించిన దృశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్‌ను పరిపాలిస్తున్నారు కాబట్టే వ్యాక్సిన్‌ను అందించగలిగాం. సైంటిస్టులను ప్రోత్సహించాం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్‌లో ఉంది. ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్‌ను పరీక్షించారు' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

'అఖండ -2 తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. 'సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలని బండి సంజయ్ సూచించారు.

# ఉద్యోగులకు పిఆర్సి ఏమయ్యింది

## రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు

## హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్: బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్సీ గానీ, డీలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కుసంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కారారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు, వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఇవాళ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేదికగా గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన అన్నారు. అంతేకాక, ఇవాళ రిటైరయిన ఉద్యోగులు తమకు రావలిసిన బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని హరీష్ తెలిపారు. అదేవిధంగా సీపీఎస్ పెన్సన్ స్కీమ్‌ను ఓపీఎస్‌గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, ఎప్పటిలోగా ఓల్డ్‌పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని హరీష్ అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రిబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని, సీపీఎస్ కట్టకుండా, ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని, ఓపీఎస్‌ను త్వరగా అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీష్ అన్నారు.

# తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం

## అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత

కరీంనగర్: తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాని ఆదివారం మండల సర్పంచుల ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా తాట్ల తిరుపతి, గౌరవ సలహాదారురాలిగా సురం స్వప్న మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మామిడి మమతా సతీష్, కనకం లక్ష్మి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆవుదుర్తి రామకిషన్, కోశాధికారిగా గోదరి శోభారాణి రవి, కార్యదర్శిగా పిస్క సౌజన్య కృష్ణ కిషోర్, దుర్గం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే పెద్దపల్లి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా తలారి స్వప్న-సాగర్ (అందుగులపల్లి) రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఫోరం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుమ్మడి సోని విజయ్ (రాగినేడు), ఉపాధ్యక్షులుగా గున్నాల రాములు (కనగర్తి), కేశవేని అశోక్ యాదవ్ (మూలసాల), గుర్రం శ్రీధర్ (మారేడుగొండ), వంగ అనిల్ (భోజన్నపేట), పాలేటి వెంకటేష్ యాదవ్ (గౌరెడ్డిపేట), ప్రధాన కార్యదర్శులుగా గాజుల ప్రవీణ్ కుమార్ (కాపులపల్లి), కొండ శ్రావణ్ కుమార్ (రంగాపూర్), సిలారపు శ్రీనివాస్ (కొత్తపల్లి), కార్యదర్శులుగా మిట్టపల్లి వెంకటేష్ (పెద్దబొంకూర్) సుద్దాల స్రవంతి వెంకటేష్ (అప్పన్నపేట), బీటి అశోక్ (కుర్మపల్లి), తొగరి రాజేశం (గుర్రాంపల్లి), సంయుక్త కార్యదర్శులుగా పర్స లక్ష్మి-శంకరయ్యయాదవ్ (పెద్దకల్వల), బోయిని ఓదెలు (గోపయ్య పల్లి), కోశాధికారిగా పంబాల రాజు యాదవ్ (బొంపల్లి), సహాయ కార్యదర్శి గా కలవేని అనూష (ముత్తారం), మడుపు జయలక్ష్మి (రాంపల్లి)ని ఎన్నుకున్నారు.

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

హైదరాబాద్: కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

అమరావతి: జిల్లాల ఏర్పాటు, పునర్విభజనలపై ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు

మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు, రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి (ఖీజీపూసజీబజీట ఖీ।టటా) కన్నీటి పర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పుపై ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చుకుంటే తలెత్తే సాంకేతికపరమైన ఇబ్బందులను మంత్రికి ఆయన వివరించారు.

# తనుగుల చెక్ డ్యామ్ పేల్చేశారు

## అసెంబ్లీలో కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం

హైదరాబాద్: హుజూరాబాద్‌లో పెద్ద ఆయకట్టు కొట్టుకుపోయిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. రిపేర్ చేస్తే దాదాపు ఏడు వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని పేర్కొన్నారు.

వెంటనే ఆ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నిర్వహించిన ప్రశ్నోత్తరాల సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలోని తనుగుల చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చివేశారని తెలిపారు. మేడిగడ్డ మాదిరిగానే చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చేశారని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతుంటే ఆయన ప్రసంగానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుపడ్డారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అవకాశం కల్పించారు.

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో తీవ్ర దుమారం రేపాయి. మేడిగడ్డ ప్రాజెక్ట్ మాదిరిగానే తనుగుల చెక్ డ్యాంను బాంబులు పెట్టి పేల్చేశారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఈ విమర్శతో అసెంబ్లీలో అలజడి రేగింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బాంబులు పెట్టి పేల్చారని ఆరోపణలు చేయడం ఏమిటంటూ కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. రికార్డుల నుంచి ఆ పదాలు తొలగించాలంటూ స్పీకర్‌ను కాంగ్రెస్ సభ్యుడు నాగరాజు కోరారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

2023 ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దీనికి కొన్ని నెలల ముందు లక్షల కోట్ల రూపాయిలు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్‌లోని పలు పిల్లర్లు కుంగాయి. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రూ.లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్ట్ నిర్మాణంలో లోపానికి కారణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే.. దీనిపై న్యాయ విచారణ చేపడతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేసింది. దాదాపు రెండేళ్ల పాటు విచారించిన ఈ కమిషన్.. తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. అయితే మేడిగడ్డ పిల్లర్లు కృంగడానికి బాంబుతో పేల్చడమే కారణమంటూ బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది.

# దశ తిరిగింది..



తెలుగు సినీ ప్రేక్షకులకు యువ నటుడు రోషన్ సుపరిచితమే. ప్రముఖ నటుడు శ్రీకాంత్, నటి ఊహల కుమారుడిగా సినీ నేపథ్యంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోషన్ టీనేజ్‌లోనే రెండు మూడు చిత్రాలతో అలరించాడు. 2016లో విడుదలైన 'నిర్మలా కాన్వెంట్' చిత్రంతో హీరోగా పరిచయమైన రోషన్ తొలి సినిమాతోనే నటనపరంగా మంచి మార్కులు సంపాదించి సైమా ఉత్తమ తొలి నటుడు అవార్డును కూడా అందు కోవడం విశేషం. ఆ తర్వాత పెళ్లి సందD వంటి చిత్రాల్లో నటించినప్పటికీ నటన పరంగా విమర్శలు రావడంతో కాస్త గ్యాప్ తీసుకుని తనను తాను మరింత మెరుగుపరుచుకునే దిశగా కెరీర్‌ను మలుచుకున్నారు. పాత్రల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ, పరిపక్వమైన కథలను ఎంచుకోవాలనే ఆలోచనతో కొంత గ్యాప్ తీసుకుని మళ్లీ ప్రేక్షకుల ముందుకొచ్చాడు. రోషన్ కెరీర్‌లో తాజాగా విడుదలైన 'ఛాంపియన్' సినిమా కీలక మలుపుగా మారింది. ఫుట్‌బాల్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ డ్రామాలో రోషన్ నటనకు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పాత్రలో ఒదిగిపోయిన ఆయన ప్రదర్శన టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాను చూసిన ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ రోషన్ నటనకు ఆకర్షితులై వ్యక్తిగతంగా అభినందించి, గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో సినిమా అవకాశం ఇచ్చినట్లు సమాచారం.

మరోవైపు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా రోషన్‌తో సినిమా చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

'ఛాంపియన్' సినిమాను ఇటీవలే వీక్షించిన ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ రోషన్ నటనకు ముచ్చటపడ్డారు. సినిమాను చూసిన వెంటనే రోషన్‌ను వ్యక్తిగతంగా కలిసి అభినందించిన ఆయన.. తనకి గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో సినిమా చేసే అవకాశం ఇచ్చినట్లు తెలిసింది. ఇది రోషన్ కెరీర్‌లో కీలకమైన మైలురాయిగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, 'ఛాంపియన్' సినిమాతో రోషన్ కెరీర్ కొత్త దశలోకి అడుగుపెట్టినట్టే కనిపిస్తోంది. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో ముందుకు సాగాలనే ఆయన ఆలోచనకు ఇప్పుడు అవకాశాలు కలిసి వస్తుండటం టాలీవుడ్‌లో ఆసక్తికరంగా మారింది. ఇకపై గ్యాప్ తీసుకోనని రెండేళ్లకు మూడు సినిమాల చొప్పున ప్రేక్షకుల ముందుకొస్తానంటూ రోషన్ చెప్పిన మాట నిజమయ్యేలాగే కనిపిస్తోంది.

# సినిమాలకి గుడ్ బై



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తమిళనాట మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా ఆయనకు భారీ ఫ్యాన్ బేస్ ఉంది. ఇమేజ్ పరంగా అభిమానుల్లో ఆయన స్థానం ఎక్కడా తగ్గలేదు. అలాంటి విజయ్ సినిమాలకు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయిలో రాజకీయాల్లోకి వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం సినీ వర్గాల్లోనే కాదు, అభిమానుల్లోనూ పెద్ద చర్చకు దారి తీసింది. వచ్చే మూడు దశాబ్దాల పాటు రాజకీయాల్లోనే కొనసాగి ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే 'జననాయగన్' సినిమా విజయ్ కెరీర్‌లో చివరి చిత్రంగా నిలవనుంది.

విజయ్ చివరి సినిమాగా తెరకెక్కుతున్న 'జననాయగన్' చిత్రంపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. హెచ్ వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా, మమిత బైజు కీలక పాత్రలో కనిపించనుంది. రాజకీయ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్‌ను ఇప్పటివరకు చూడని కొత్త కోణంలో చూపించబోతున్నారని మేకర్స్ ఇప్పటికే స్పష్టం చేశారు.

షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ప్రమోషన్స్ కూడా భారీ స్థాయిలో ప్లాన్ చేయడంతో సినిమాపై హైప్ రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో 'జననాయగన్' ఆడియో లాంచ్ ఈవెంట్‌ను మలేషియాలో ఘనంగా నిర్వహించారు. దళపతి కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఆడియో లాంచ్ ఈవెంట్‌గా నిలిచిందని చెప్పాలి. చివరి సినిమా కావడంతో అభిమానులు ఈ కార్యక్రమాన్ని పండుగలా సెలబ్రేట్ చేశారు. ఈ ఈవెంట్‌లో విజయ్ అభిమానులకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చారు. 'దళపతి కచేరి' పాటకు స్టేజ్‌పై డ్యాన్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించారు. సాధారణంగా ఆడియో లాంచ్ ఈవెంట్స్‌లో ఎక్కువగా మాట్లాడే విజయ్, ఈసారి డ్యాన్స్ ద్వారా తన ప్రేమను వ్యక్తం చేయడం అభిమానులను భావోద్వేగానికి గురి చేసింది. విజయ్ డ్యాన్స్‌కు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. చివరి సినిమాకి ఇలాంటి మధుర జ్ఞాపకాన్ని మిగల్చడంపై ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త పోస్టర్ అదిరింది!

సంక్రాంతి బరిలో ఈసారి మెగాస్టార్ చిరంజీవి స్పీడ్ మరింత పెరిగింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు'పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి నుంచి వస్తున్న పక్కా కమర్షియల్ సినిమాగా ఇది తెరకెక్కుతుండటంతో అభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తోంది. ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. చిరంజీవి, వెంకటేష్‌లపై ఓ పార్టీ సాంగ్ షూట్ చేయగా తాజాగా దానికి సంబంధించిన ప్రోమో సోషల్‌మీడియాలో దుమ్మురేపుతోంది. ఇప్పటికే విడుదలైన పాటలు మాస్ ఆడియెన్స్‌ను బాగా ఆకట్టుకున్నాయి.



ముఖ్యంగా చిరంజీవి స్టెప్స్, అనిల్ రావిపూడి మార్క్ హ్యూమర్ పాటల్లో స్పష్టంగా కనిపించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్‌కు చిరు మాస్ ఇమేజ్, కామెడీ టైమింగ్ కలిస్తే ఎలాంటి వినోదం వస్తుందన్న దానిపై ట్రేడ్ వర్గాల్లో కూడా పాజిటివ్ బజ్ నెలకొంది. నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ సినిమాను ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మించారు. విడుదలకు సమయం దగ్గరపడుతుం డటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా సినిమా విడుదలకు కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉందని తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో చిరంజీవి కొబ్బరి బోండం తాగుతూ స్టైలిష్ లుక్‌లో కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. సాధారణంగా మాస్ పోస్టర్లతో అలరించే చిరు, ఈసారి కాస్త లైట్, ఫన్ టచ్‌తో కనిపించడంతో ఫ్యాన్స్ ఈ పోస్టర్‌ను తెగ షేర్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ లుక్ ట్రెండింగ్‌గా మారి సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. ఇదిలా ఉండగా, ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'మన శంకర వరప్రసాద్ గారు' క్రేజ్ స్పష్టంగా కనిపిస్తోంది. అమెరికాలో ఈ సినిమాకు సంబంధించిన బుకింగ్స్ అధికారికంగా ఓపెన్ చేసినట్లు మేకర్స్ ఇటీవల ప్రకటించారు. యూఎస్ ప్రీమియర్స్‌ను జనవరి 11న గ్రాండ్‌గా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. సంక్రాంతికి ముందే బాక్సాఫీస్ బజ్ మొదలవ్వాలన్న ఉద్దేశంతో ఈ ప్రీమి యర్స్‌ను భారీగా డిజైన్ చేసినట్లు సమాచారం. జనవరి 11 ప్రీమియర్స్‌తోనే 'మన శంకర వరప్రసాద్ గారు' రేంజ్ ఏంటో తేలిపోతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# డ్రీమ్ నెరవేరేనా



గత ఐదు దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్నారు. ఇటీవలే 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తలైవర్.. గత కొన్నేళ్లుగా తన వయసుకు తగ్గ పాత్రల్లో నటిస్తూ అభిమానులను అలరిస్తున్నారు. టాలీవుడ్ సీనియర్ హీరోలు ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో డ్యాన్సులు వేయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తుంటే.. రజనీ మాత్రం హీరోయిన్లతో డ్యాన్సులు వేయాలని, డీఏజింగ్ టెక్నాలజీతో స్క్రీన్ పై యంగ్ గా కనిపించాలని కోరుకోకుండా.. తన ఏజ్ కి సూట్ అయ్యే క్యారెక్టర్లను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో తండ్రి, తాత పాత్రలు పోషించడానికి కూడా రెడీ అంటున్నారు. అలాంటి రజనీతో ఒక లవ్ స్టోరీ చేయాలని ఓ డైరెక్టర్ ఆశ పడుతున్నారు. అదే తన డ్రీమ్ అని చెబుతున్నారు.

రజనీకాంత్ తో ప్రేమకథ తీయాలనుకుంటున్న డైరెక్టర్ ఎవరో కాదు.. సుధా కొంగర . 'గురు', 'ఆకాశం నీ హద్దురా' వంటి సినిమాలతో ప్రేక్షకులకు మెప్పించిన ఆమె.. ఇప్పుడు 'పరాశక్తి' చిత్రంతో అలరించడానికి వస్తున్నారు. సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి రాబోతున్న ఈ మూవీ ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ప్రమోషన్స్ లో భాగంగా ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. రజనీకాంత్‌తో ఓ ప్రేమకథా చిత్రాన్ని తెరకెక్కించాలనేది తన కల అని అన్నారు.

సుధా కొంగర మాట్లాడుతూ.. "నేను రజనీకాంత్ కి వీరాభిమానిని. నాకు లవ్ స్టోరీ సినిమాలంటే చాలా ఇష్టం. పూర్తిస్థాయి ప్రేమకథ చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. అది రజనీ సర్ చేస్తే బాగుంటుంది. ఇప్పటికే నా దగ్గర ఓ స్టోరీ ఉంది. దాన్ని డెవలప్ చేయాలి" అని తెలిపారు. కుదిరితే రజనీతో 'ఆత్మబంధువు' లాంటి సినిమా తీయాలని సుధా ఆశ పడుతున్నారు. అందరూ సూపర్ స్టార్ తో సినిమా ఛాన్స్ వస్తే, ఆయన తరహా స్టైలిష్ యాక్షన్ మూవీస్ చేయాలని ఆశ పడుతుంటే.. సుధా కొంగర మాత్రం ఒక మెచ్యూర్ లవ్ స్టోరీ చేయాలని కోరుకోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది.

# రేసులో ఎవరున్నారంటే




తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు నేడు జరుగుతున్నాయి. ఈ ఉదయం 8 గంటల నుంచి మొదలయిన పోలింగ్ మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగనుంది. సాయంత్రం 6 గంటల తర్వాత ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఫిల్మ్ ఛాంబర్‌లో భాగం అయిన ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్, స్టూడియో సెక్టార్స్ కలిపి మొత్తం సభ్యులు 3,355 మంది ఈ ఎన్నికల్లో ఓటు వేయబోతున్నారు. అధ్యక్ష కార్యదర్శిల తో పాటు 32 మంది కార్యవర్గ సభ్యులకు ఓటు వేయనున్నారు సభ్యులు.

ఈ సారి ఎగ్జిబిటర్స్ సెక్టార్ నుంచి అధ్యక్షుడిని ఎన్నుకోబోతున్నారు సభ్యులు. ప్రధానంగా ప్రోగ్రెసివ్ ప్యానెల్, మన ప్యానెల్ మధ్యే పోటీ నెలకొంది. చిన్న నిర్మాతలు అంతా మన ప్యానల్ గా పోటీచేస్తుండగా అగ్ర నిర్మాతలు యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అంతా ప్రోగ్రెసివ్ ప్యానల్ గా పోటీ చేస్తున్నారు. చిన్న సినిమా నిర్మాతల మన ప్యానల్ ను సి కళ్యాణ్, చదలవాడ శ్రీనివాసరావు, ప్రసన్నకుమార్ బలపరుస్తున్నారు. ప్రోగ్రెసివ్ ప్యానల్ ను అల్లు అరవింద్, దిల్ రాజు , సురేష్ బాబు బలపరుస్తున్నారు. గిల్డ్ పేరుతో కోట్లాది రూపాయల చిత్ర పరిశ్రమ సొమ్మును దోచుకుంటున్నారని చిన్న నిర్మాతల మన ప్యానెల్ సభ్యుల ఆరోపణ చేస్తున్నారు. పదవుల కోసం కాదు అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం ఈ ఎన్నికలు అని బడా నిర్మాతల ప్రోగ్రెసివ్ ప్యానెల్ సభ్యులు వాదిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఛాంబర్ ఎన్నికలు జగగనుండగా ప్రస్తుత ఛాంబర్ కార్యవర్గ పదవి కాలం జూలై లోనే ముగిసినా కూడా పలు కారణాల వల్ల ఎన్నికలు వాయిదా వేశారు. నేడు జరిగే ఎన్నికల్లో విజయం సాధించే నూతన కార్యవర్గం జూలై 2027 వరకు భాధ్యతలు నిర్వహించనుంది. ఈ ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందోననే ఉత్కంఠ టాలీవుడలో నెలకొంది.

# '666..'లో మరో సర్‌ప్రైజ్



హీరో ధనంజయ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా '666: ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'. ఇప్పటికే పలువురు స్టార్స్‌తో నిండిన ఈ సినిమాలోకి ఇప్పుడు పాపులర్ హీరోయిన్ ప్రియాంక మోహన్ జాయిన్ అయ్యారు. తాజాగా ఈ సినిమాలో ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్స్‌ను మేకర్స్ విడుదల చేశారు.రెండు వేర్వేరు పోస్టర్లలో విడుదలైన ఈ ఫస్ట్ లుక్స్‌లో ప్రియాంక మోహన్ తీరు చూస్తుంటే అందం, రహస్యం, ఫాంటసీ అన్నీ కలిగలిసిన ఓ వైవిధ్యమైన, ప్రత్యేకమైన కథా ప్రపంచం ఈ సినిమాలో ఉండబోతున్నట్టుగా అనిపిస్తోంది. దీంతో సినిమా విడుదలకు ముందే ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరుగుతోంది. ఈ సినిమా నుంచి వచ్చిన డా. శివరాజ్‌కుమార్, ధనంజయ ఫస్ట్ లుక్స్ నుంచి భారీ సెట్స్, వింటేజ్ కెమరాలతో, జనవరిలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేయడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఈ సినిమాను వైశాక్ జె ఫిలిమ్స్ బ్యానర్‌పై హేమంత్ ఎం.రావు దర్శకత్వంలో వైశాక్ జె. గౌడ నిర్మిస్తున్నారు. చరణ్ రాజ్ సంగీత సారథ్యాన్ని వహిస్తుండగా, అద్వైత గురుమూర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విశ్వాస్ కశ్యప్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఇంచారా సురేష్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# అప్పుడు బాలకృష్ణని ఎందుకు వదిలేశారు?

హీరోయిన్ల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర వివాదానికి దారితీశాయి. 'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా శివాజీ చేసిన కామెంట్స్ మహిళలను అవమానించేలా ఉన్నాయంటూ పలువురు విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు సినీ వర్గాలు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధుల నుంచి కూడా తీవ్ర ప్రతి స్పందనలు వచ్చాయి. దీంతో ఈ అంశం రాజకీయ, సామాజిక చర్చగా మారింది. శివాజీ వ్యాఖ్యలపై ముందుగా చిన్మయి స్పందిస్తూ మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని, సమాజంలో బాధ్యతా యుతంగా మాట్లాడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అలాగే నటి అనసూయ కూడా ఈ వ్యవహారంపై స్పందిస్తూ, మహిళల గురించి మాట్లాడే టప్పుడు ఎవరూ హద్దులు దాటకూడదని మండిపడింది. సినీ పరిశ్రమకు చెందిన పలువురు సెలబ్రెటీ లు కూడా శివాజీ



వ్యాఖ్య లను తప్పు బట్టారు.ఇక నటుడు ప్రకాష్‌రాజ్ ఈ అంశంపై తీవ్రంగా స్పందిం చారు. మహిళల గౌరవాన్ని దెబ్బ తీసేలా మాట్లా డటం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థ నీయం కాదని ఆయన వ్యాఖ్యా నించారు. అలాగే మెగా బ్రదర్ నాగబాబు కూడా శివాజీ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సమాజంలో సెలబ్రిటీలు మరింత బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ వరుస స్పందనలతో శివాజీ వ్యాఖ్యల వివాదం మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో మహిళా కమిషన్ కూడా స్పందించింది. శివాజీ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి ఆయన్ని విచారణకు పిలిపించారు. మహిళా కమిషన్ ముందు శివాజీ హాజరై తన వాదన వినిపించారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, ఎవరినీ అవమానించాలన్న ఉద్దేశం లేదని ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ విచారణ తర్వాత కూడా వివాదం చల్లారలేదు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.